జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

రంగారెడ్డి | శుక్రవారం 17 జూలై 2026 | సంపుటి : 14 | సంచిక : 286 | పేజీలు : 8 | వెల : 1/- | RNI NO.APTEL/2010/36516

శ్రీ పరాభవ నామ సంవత్సరం, ఆషాఢ మాసం, గ్రీష్మ ఋతువు, దక్షిణాయణం ప్రారంభం సూర్యోదయం: 5:35 । సూర్యాస్తమయం: 6:32 చంద్రోదయం: 8:18 । చంద్రాస్తమయం: 9:08 తిథి: శుద్ధ తదియ ఉ. 9:59 వరకు, తదుపరి చవితి నక్షత్రం: మఖ రా. 10:56 వరకు, తదుపరి పుబ్బ యోగం: సిద్ధి ఉ. 5:54 వరకు, తదుపరి వ్యతీపాత రా. 3:42 వరకు, తదుపరి వరీయాన్ కరణం: గరజి ఉ. 9:59 వరకు, తదుపరి వణిజ రా. 9:17 వరకు, తదుపరి భద్ర

Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



# రైతుల అష్టకష్టాలు

- ఖరీఫ్ పంటల సాగుపై పెను ప్రభావం
- వర్షాలు లేకపోవడంతో కృష్ణా, గోదావరి వెలవెల
- ఎండుతున్న ప్రాజెక్టులు.. అడుగంటుతున్న భూగర్భ జలాలు.. వట్టిపోతున్న బోర్లు
- రాష్ట్రవ్యాప్తంగా సగటున 33% లోటు వర్షపాతం.. హనుమకొండ జిల్లాలో అత్యధికంగా 67% లోటు
- 548 మండలాల్లో జాడలేని వాన
- సాగు అంచనా 1,32,38,446 ఎకరాలు.. సాగయ్యింది 59,83,971
- వేసిన పంటలూ ఎండిపోయే పరిస్థితి
- అర కిలోమీటర్ పైప్‌లైన్‌తో పత్తికి నీరు

ఎల్‌నినో బూచి భయపెడుతున్న వేళ..ఆకాశం కొద్దిరోజులుగా చుక్క రాల్చకపోవడం, కరువు మేఘాలు కమ్ముకోవడంతో రాష్ట్రంలో ఖరీఫ్ సాగు సంక్షోభంలో చిక్కుకుంది. తీవ్ర వర్షాభావంతో కృష్ణా, గోదావరి ప్రాజెక్టుల్లో నీళ్ల నిండుకుంటున్నాయి. రిజర్వాయర్లు, చెరువులు, కుంటలు సైతం ఖాళీగానే ఉన్నాయి. ఫలితంగా భూగర్భ జలాలు కూడా అడుగంటి పోతుండటంతో రైతులు దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారు. కొన్నిచోట్ల అసలు పంటలే వేయలేదు. మరికొన్ని ప్రాంతాల్లో తొలకరి వర్షాల ఆధారంగా వేసిన వరి, పత్తి తదితర పంటలు ప్రస్తుతం నీళ్ల లేక ఎండిపోయే స్థితికి చేరుకుంటున్నాయి. వాటిని కాపాడుకునేందుకు రైతులు నానా అగచాట్లూ పడుతున్నారు. సుదూర ప్రాంతాల్లోని వాగులు, కాలువల నుంచి పైప్‌లైన్లు వేసి నీటిని తరలిస్తున్నారు. వట్టిపోతున్న బోర్ల నుంచి అరకొరగా వచ్చే నీటితో పంటలు తడిపే ప్రయత్నం చేస్తున్నారు. రాని వర్షం కోసం ఆకాశం వైపు ఆశగా చూస్తున్నారు.

**లోటు వర్షం..సాగు దాదాపుగా సగం**

రాష్ట్రంలోని 33 జిల్లాల్లోని దాదాపు అన్ని మండలాలు సాధారణ వర్షపాతం కంటే 33 శాతానికి పైగా లోటులోకి వెళ్లిపోయాయి. హనుమకొండ జిల్లాలో అత్యధికంగా 67 శాతం లోటు నమోదు కాగా, మేడ్చల్ మల్కాజిగిరిలో 60, జోగుళాంబ గద్వాలలో 52, వనపర్తి, నిజామాబాద్‌లలో 51 శాతం మైనస్ వర్షపాతం ఉంది. ఈ జిల్లాల్లో సీజన్‌లో వర్షపు రోజులు కూడా ఐదు నుంచి తొమ్మిది మాత్రమే నమోదు కావడం గమనార్హం. కాగా రాష్ట్రంలో 621 మండలాలకు 548 మండలాల్లో వర్షమే నమోదు కాలేదు. దీంతో పొలాల్లో పగుళ్లు కన్పిస్తున్నాయి. వానాకాలం సాగు అంచనా 1,32,38,446 ఎకరాలు కాగా ఇప్పటివరకు 59,83,971 (45.20 శాతం)ఎకరాల్లో మాత్రమే వివిధ పంటలు సాగవడం కరువు పరిస్థితిని కళ్లకు కడుతోంది. కాగా జూన్ చివరి, జూలై ప్రారంభంలో కురిసిన వర్షాన్ని నమ్ముకుని రైతులు పత్తి, మక్కజొన్న, కంది, పెసర, సోయాబీన్, నువ్వులు తదితర ఆరుతడి పంటలు వేశారు. కానీ ఆ తర్వాత వానలు పూర్తిగా ఆగిపోవడంతో మొలకలు ఎండిపోగా, చాలాచోట్ల విత్తనాలు భూమిలోనే కుళ్లిపోయాయి. వర్షాలు లేక భూగర్భ జలాలు రీచార్జ్ కావడం లేదు. ఇప్పటికే ఉన్న బోర్లలో నీరు తగ్గిపోవడంతో రైతులు లక్షల రూపాయలు ఖర్చు చేసి కొత్త బోర్లు వేయిస్తున్నారు. చాలాచోట్ల అవి విఫలం కావడం, ఒకవేళ నీళ్లు పడినా అవి కూడా క్రమంగా తగ్గిపోతుండటంతో దిక్కుతోచని పరిస్థితుల్లో ఆందోళన చెందుతున్నారు.

## పురాతన నల్ల పోచమ్మ ఆలయాన్ని కూల్చే ప్రయత్నాలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం

- ప్రజల మనోభావాలను దెబ్బతీసే నిర్ణయాలు తగవని అధికారులకు హెచ్చరిక
- మూసాపేట్ చౌరస్తాలో ఆలయాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు....ఆలయ కమిటీతో సమావేశం



## గచ్చిబౌలి డివిజన్ గోపనపల్లి ఎన్టీఆర్ నగర్‌లో భారీ అక్రమ నిర్మాణాలు

- ముడుపులే ధ్యేయంగా పనిచేస్తున్న సిఎంసి, రెవెన్యూ అధికారులు
- అక్రమ నిర్మాణాలపై కఠినమైన నిబంధనలు అమలులో ఉన్న చర్యలు శూన్యం



## ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో బషీరాబాద్ మండలంలో పత్తి, కంది పంటల క్షేత్ర పరిశీలన రైతులకు శాస్త్రీయ



బషీరాబాద్ మండలం, వికారాబాద్ జిల్లా: ఎల్‌నినో ప్రభావంతో ఈ ఖరీఫ్ సీజన్‌లో వర్షాభావ పరిస్థితులు నెలకొని, నేలలో తేమ తగ్గిన నేపథ్యంలో తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం (టి ఆర్ వి కె), పరిగి వ్యవసాయ పరిశోధనా స్థానం (ఏ ఆర్ ఎస్), తాండూర్ సంయుక్తంగా బషీరాబాద్ మండలంలోని నవల్గ, ఎక్మాయి, నీళ్లపల్లి, క్లస్టర్ గ్రామాల్లో పత్తి, కంది పంటలపై క్షేత్ర స్థాయి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డా. టి. రాజేశ్వర్ రెడ్డి, శాస్త్రవేత్త (పంట సంరక్షణ), తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం (టిఆర్వికే), పరిగి, డా. వై. భారతి, శాస్త్రవేత్త, వ్యవసాయ పరిశోధనా స్థానం (ఏ ఆర్ ఎస్), తాండూర్, మండల వ్యవసాయ అధికారి అనిత, వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీ శామ్యూల్ మ ప్రవీణ్ పాల్గొన్నారు. శాస్త్రవేత్తలు నవల్గ, ఏక్మై, నీలపల్లి గ్రామాల్లో పత్తి, కంది పంటలను పరిశీలించి, ఈ ఏడాది రుతుపవనాలు

# గచ్చిబౌలి డివిజన్ గోపనపల్లి ఎన్టీఆర్ నగర్ లో భారీ అక్రమ నిర్మాణాలు

**ముడుపులే ధ్యేయంగా పనిచేస్తున్న సిఎంసి, రెవెన్యూ అధికారులు**

**అక్రమ నిర్మాణాలపై కఠినమైన నిబంధనలు అమలులో ఉన్న చర్యలు శూన్యం**





**శేరిలింగంపల్లి, జూలై 16 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని గచ్చిబౌలి డివిజన్ లోని నల్లగండ్ల,ఎన్టీఆర్ నగర్,సోపా కాలనీ,గోపన్ పల్లి లో భారీగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం తమాకు ఏమీ తెలియదు అన్నట్లు నిమ్మకు నీరెత్తినట్లు వివరిస్తున్న తీరుపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.నల్లగండ్ల నుండి గోపనపల్లి వెళ్లే రోడ్డులో 80 గజాల స్థలములో ఆరు అంతస్తులు నిర్మిస్తున్న అధికారులకు కనబడటం లేదా? ఎన్టీఆర్ నగర్లో రోడ్డు పక్కనే భారీ అక్రమ నిర్మాణం సెల్లార్లు నిర్మిస్తున్న రెవెన్యూ అధికారులుకు, సిఎంసి అధికారులకు కనబడడం లేదా! అక్రమ నిర్మాణాలను అరికట్టేందుకు చట్టం కఠినమైన నిబంధనలు అమల్లో ఉన్నప్పటికీ అక్రమ నిర్మాణాలపై అధికారులు చర్యలు తీసుకోకపోవడంపై పలు విమర్శలు వెలువెత్తుతున్నాయి.నియోజకవర్గంలో
ఎక్కడ లేని విధంగా ఎటువంటి పరిమిషన్ లేకుండా ఏడు ఎనిమిది అంతస్తులు నిర్మిస్తున్న సీఎంసి అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని స్థానిక ప్రజలు మండిపడుతున్నారు.ఎటువంటి పరిమిషన్ లేకుండా సెల్లార్ లతో సహా భారీగా అక్రమ నిర్మాణాలు నిర్మిస్తున్నారు.అధికారులు మారిన సర్కిల్ మారిన పనితీరు మారడం లేదని పాత అధికారులు గీసిన గీత లోనే కొత్త సీఎంసి అధికారులు నడుస్తున్నారని స్థానిక ప్రజలు వాపోతున్నారు.తమకు రావలసింది వస్తుంది ఎవరు ఎన్ని అంతస్తులు వేసిన డోంట్ కేర్ మాది మాకు వస్తే చాలు అని భ్రమలో అధికారులు నిద్ర మత్తులో ఉన్నారు.ఎవరైనా స్థానికులు ఒత్తిడి చేస్తే తతూ మంత్రంగా నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు.తమకు సరైన మౌలిక వసతులు లేవని ఇటువంటి అక్రమ నిర్మాణాల వల్ల త్రాగునీటి సమస్య, డ్రైనేజీ సమస్య, రోడ్ల సమస్య ఇటువంటి సమస్యలను పట్టించుకోకుండా అక్రమ నిర్మాణాలను సిఎంసి అధికారులు రాజకీయ నాయకులు ప్రోత్సహిస్తున్నారని స్థానిక ప్రజలు తెలిపారు.ఈ కమర్షియల్ అక్రమ నిర్మాణాల వల్ల ప్రభుత్వానికి రావలసిన ఆదాయం
భారీగా అధికారుల జేబులోకి వెళుతుందని ప్రభుత్వానికి భారీ గండి పడుతున్నాయని స్థానిక ప్రజలు మండిపడుతున్నారు.అదేవిధంగా కొందరు మధ్యవర్తులు యజమానులతో కలిసి అంతా మేమే చూసుకుంటాం మీ నిర్మాణాలకు డోకా లేదు అని చెప్పి యజమానుల దగ్గర బిల్డర్ ల దగ్గర ముడుపులు వసూలు చేస్తున్నారని గుసగుసలు వినపడుతున్నాయి.సిఎంసి అధికారులు రాజకీయ నాయకుల ఒత్తిడికి లోనై అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోకపోవడం గమనహర్వం. ఇప్పటికైనా టౌన్ ప్లానింగ్ అధికారులు డిసి, ఏసిపి, టీపీఎస్, అక్రమ నిర్మాణాలను పరిశీలించి అట్టి నిర్మాణం అక్రమ నిర్మాణం అని తేలితే కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# అతివేగంతో ఆలయాన్ని 'ఢీ' కొట్టి పరారైన నిందితుడు

**సిసి ఫుటేజ్ ఆధారంగా నిందితుని గుర్తించిన పోలీసులు**

**48 గంటల్లో కేసు చేదించిన పోలీసులపై స్థానికుల ప్రశంసలు.**







**తలకొండపల్లి,జూలై 15 (ప్రజాజ్యోతి)** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రంలోని శ్రీ కాళికామాత ఆలయాన్ని ఢీకొట్టి పారిపోయిన కారు డ్రైవర్‌ను పోలీసులు 48 గంటల్లోనే అదుపులోకి తీసుకున్నారు.సీసీ కెమెరాల ఆధారంగా సాంకేతికంగా దర్యాప్తు చేసి నిందితుడిని గుర్తించడంతో స్థానికులు పోలీసుల పనితీరును ప్రశంసిస్తున్నారు.ఆమనగల్-- షాద్నగర్ ప్రధాన రహదారిపై తలకొండపల్లి మండల కేంద్రానికి సమీపంలో దేవకి ఫంక్షన్ హాల్ ఎదురుగా ఉన్న శ్రీ కాళికామాత దేవాలయం తలకొండపల్లి ప్రాంత ప్రజలకు ఆరాధ్య దైవమని స్థానికులు తెలిపారు.మంగళవారం అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో హైదరాబాద్ వైపు వెలుతున్న షిఫ్ట్ డిజైర్ కారు అతివేగంగా వచ్చి అదుపు తప్పి ఆలయాన్ని ఢీకొట్టింది.ప్రమాదం జరిగిన వెంటనే డ్రైవర్ భయంతో వాహనాన్ని ఆపకుండా అక్కడి నుంచి పరారయ్యాడు. బుధవారం మండల కేంద్రానికి చెందిన పేరుమల్ల జంగయ్య ఆలయానికి వచ్చి జరిగిన నష్టాన్ని గమనించారు.వెంటనే వారు స్థానికులకు సమాచారం ఇచ్చి,తలకొండపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు అందుకున్న వెంటనే ఎస్.హెచ్.ఓ వి.జానకిరామ్ రెడ్డి కేసు నమోదు చేసి ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు.దర్యాప్తులో భాగంగా పోలీసులు ప్రధాన రహదారులపై ఉన్న సీసీ కెమెరాల ఫుటేజీని సేకరించారు.సీసీ కెమెరాల విశ్లేషణలో ప్రత్యేక నైపుణ్యం ఉన్న కానిస్టేబుల్ జాషువా ఈ బాధ్యతను తీసుకున్నారు.దాదాపు 20 కిలోమీటర్ల మేర ఉన్న కెమెరాల ఫుటేజీని గంటల తరబడి పరిశీలించారు.చివరకు కడ్తాల్ మండలంలోని ఒక సీసీ కెమెరాలో ప్రమాదం జరిగిన సమయానికి సరిపోయే షిఫ్ట్ డిజైర్ కారును గుర్తించినట్లు వారు తెలిపారు.ఆ వాహనం నెంబర్ ఆధారంగా ఆర్.టి.ఏ రికార్డులను పరిశీలించారు.విచారణలో ఆ కారు మిడ్జిల్ మండలం వేముల గ్రామానికి చెందిన కేంగురి రాఘవేందర్‌కు చెందినదని తేలింది.పోలీసులు అతడిని అదుపులోకి తీసుకొని విచారించగా,మంగళవారం రాత్రి స్వగ్రామం వేముల నుంచి హైదరాబాద్‌కు వెళ్తుండగా అతివేగం కారణంగా నిద్రమత్తులో వాహనం అదుపు తప్పి ఆలయాన్ని ఢీకొట్టినట్లు అంగీకరించాడు.భయంతో అక్కడ ఆగకుండా నేరుగా హైదరాబాద్ వెళ్లిపోయినట్లు చెప్పాడు. నిందితుడిని, ప్రమాదానికి ఉపయోగించిన కారును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్.హెచ్.ఓ వి.జానకిరామ్ రెడ్డి గురువారం తెలిపారు.కేసు ఛేదనలో కానిస్టేబుల్ జాషువా చూపిన అంకితభావం,సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రత్యేకంగా అభినందించారు.ప్రస్తుతం ఆలయ నిర్వాహకులు మరియు భక్తులతో కలిసి జరిగిన నష్టాన్ని అంచనా వేస్తున్నామని తెలిపారు.నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నామని వెల్లడించారు.ఇంత త్వరగా కేసును ఛేదించినందుకు స్థానికులు,ఆలయ నిర్వాహకులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించిన జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు

**కూకట్‌పల్లి, ప్రశాంత్‌నగర్ డివిజన్లలో బీఎల్‌ఓల పనితీరుపై సమీక్ష**

**ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచన**



**కూకట్ పల్లి, జూలై 16 (ప్రజా జ్యోతి)** :భారత ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతున్న నేపథ్యంలో కూకట్‌పల్లి నియోజకవర్గంలోని పలు కేంద్రాలను అధికారులు, ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయిలో సందర్శించి ఏర్పాట్లు, బీఎల్‌ఓల పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా 249 కూకట్‌పల్లి డివిజన్‌లోని గాయత్రీనగర్ కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన ఎస్ఐఆర్ కేంద్రాన్ని జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు సందర్శించారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న బూత్ లెవల్ ఆఫీసర్లు (బీఎల్‌ఓలు) చేపడుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియను క్షుణ్ణంగా పరిశీలించి, ప్రజలకు వేగంగా, పారదర్శకంగా సేవలు అందించాలని సూచించారు. ఓటర్ల వివరాల నమోదు, సవరణ, మార్పులు, కొత్త దరఖాస్తుల స్వీకరణ వంటి ప్రక్రియలు సజావుగా సాగుతున్నాయా అనే అంశాలపై ఆరా తీశారు.
ఈ పరిశీలనలో కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు (జీవీఆర్) పాల్గొని, కేంద్రంలో ఉన్న సౌకర్యాలు, బీఎల్‌ఓల పనితీరు, ప్రజలకు అందుతున్న సేవలను పరిశీలించారు. కార్యక్రమం మరింత సమర్థవంతంగా కొనసాగేందుకు
అవసరమైన సూచనలు చేశారు. అనంతరం ప్రశాంత్‌నగర్ డివిజన్‌లోని ఏవీబీపీ పురం ప్రాంతంలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని కూడా గొట్టిముక్కల వెంకటేశ్వర రావు (జీవీఆర్) సందర్శించారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న బీఎల్‌ఓలను కలిసి కార్యక్రమం అమలు తీరును తెలుసుకున్నారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దరఖాస్తుల స్వీకరణ, వివరాల సవరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత కీలకమైన ప్రక్రియ అని అన్నారు. ప్రతి అర్హత కలిగిన ఓటరు తన పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా చూసుకోవాలని, వివరాల్లో ఏవైనా తప్పులు ఉంటే వెంటనే సవరించుకోవాలని ప్రజలకు సూచించారు. బీఎల్‌ఓలు ప్రజలకు పూర్తి సహకారం అందిస్తూ, ప్రతి దరఖాస్తును నిబంధనల ప్రకారం పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు కావేటి నాగార్జున, ప్రశాంత్‌నగర్ డివిజన్ అధ్యక్షులు చందర్ రావు, కూకట్‌పల్లి డివిజన్ మాజీ అధ్యక్షులు మేకల రమేష్, ఆర్. వాసు, ఫాల్గుణ రావు, సతీష్ తదితర కాంగ్రెస్ నాయకులు, బీఎల్‌ఓలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ఎస్ఐఆర్ కార్యక్రమం ద్వారా ఓటరు జాబితాను మరింత కచ్చితత్వంతో రూపొందించడం, అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించడం లక్ష్యమని అధికారులు పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఓటరు వివరాలను తప్పనిసరిగా పరిశీలించి అవసరమైన సవరణలు చేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా వరల్డ్ మిఠాయి, నమ్కీన్ కన్వెన్షన్-26 ప్రారంభం




**హైదరాబాద్, జూలై 16 (ప్రజా జ్యోతి):** జూలై 16-18 వరకు జరిగే వరల్డ్ మిఠాయి, నమ్కీన్ కన్వెన్షన్(డబ్ల్యూఎంఎన్సీ) పర్చేసింగ్-2026 గురువారం ఘనంగా ప్రారంభమైంది. రాజేష్ దాదూ(దాదూస్), పి.వి.వి.ఎస్. మల్లిఖార్జున రావు(సురుచి ఫుడ్స్), చైతన్య ముప్పాల(ఆల్మండ్ హౌస్), రాజేష్ రామ్నానీ(కరాచీ బేకరీ), ఫిరోజ్ హెచ్. నఖ్వీ(ఏఐఎం ఈవెంట్స్, ఎఫ్ఎస్ఎన్ఎం) జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ ప్రదర్శనలో ముడి పదార్థాలు, డ్రైఫ్రూట్స్, మెషినరీ, ప్యాకేజింగ్, ఆటోమేషన్ తదితర రంగాలకు చెందిన 300కుపైగా స్టాల్స్ ఏర్పాటు చేశారు. అనుముల బాబురావు, మహ్మద్ అబ్దుల్ మజీద్, నాగార్జున ముప్పాల, పూనంచంద్ పన్వార్, సుధీర్ షా పాల్గొన్నారు. హల్దీరామ్స్, పిస్తా హౌస్, అమూల్ మిఠాయి, అదానీ స్పైసెస్, బాలాజీ రతన్‌లాల్ మిఠాయి, వీకేసీ నట్స్, స్వాని ఎంటర్‌ప్రైజెస్, నివృతి ఆగ్రో ఫుడ్ ప్రొడక్ట్స్, పారస్ పాలిమర్స్, ప్రెస్టెయిర్ సిస్టమ్స్ ఎల్ఎల్పీ, కరాచీ బేకరీ, గిర్నార్ ఫుడ్ మెషిన్, విపిన్ అగర్వాల్-ది సాఫ్రాన్ ఎక్స్‌పర్ట్, మహేంద్ర మిఠాయివాలా, ఉపద్రష్ట డెయిరీ స్పెషాలిటీస్, రామ్ భరోసా సంస్థలు మద్దతు అందించాయి. జూలై 17న ఫన్నా బాబు మెమోరియల్ డబ్ల్యూఎంఎన్సీ క్రికెట్ లీగ్ ఫైనల్, జూలై 18న ఫ్యాక్టరీ విజిట్స్ నిర్వహించనున్నారు. 30 వేల మందికిపైగా వ్యాపార సందర్శకులు హాజరవుతారని నిర్వాహకులు తెలిపారు.

# జగన్నాథుని ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

**మాజీ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బాతుకు లావణ్య దేవేందర్ యాదవ్**



**కొత్తూర్ జులై 16 (ప్రజా జ్యోతి)** జగన్నాథుని ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా,శాంతి, ఆనందాలతో నిండాలని మాజీ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బాతుకు లావణ్య దేవేందర్ యాదవ్ ఆకాంక్షించారు.రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఆర్టీసీ కాలనీలోని శ్రీ జగన్నాథ స్వామి వారిని మాజీ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బాతుకు లావణ్య దేవేందర్ యాదవ్,మాజీ కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఈ రథయాత్ర ద్వారా ప్రతి ఒక్కరికీ శాంతి, మానసిక బలం, మరియు కొత్త ఆశలు అందించాలనే ఉద్దేశ్యంతో సాగుతుందని వారు పేర్కొన్నారు. జగన్నాథ స్వామి దివ్య ఆశీస్సులు ప్రతి ఒక్కరి హృదయానికి శాంతిని అందించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో షాద్నగర్ కౌన్సిలర్స్ శివ, గోపాల్,సుధీర్,మాజీ కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్,వెంకట్రామిరెడ్డి,మాజీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్,నాయకులు బిక్షపతి,ఒడిస్సా శంకర్,వేణు, తదితరులు పాల్గొన్నారు.

# పేపర్ లీక్‌లకు అడ్డుకట్ట వేయాలి

**ఎన్ఎస్‌యూఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కరుణాకర్ గౌడ్**

**విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని ఎన్ఎస్‌యూఐ డిమాండ్**

**చేవెళ్లలో 'ఛత్రోన్ కీ గూంజ్' కార్యక్రమం**



**చేవెళ్ల జూలై 16(ప్రజా జ్యోతి):** పేపర్ లీక్‌లు, నియామకాల జాప్యం, నిరుద్యోగం కారణంగా విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతోందని ఎన్ఎస్‌యూఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కరుణాకర్ గౌడ్ అన్నారు. గురువారం చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని బీజేఆర్ కళాశాలలో ఎన్ఎస్‌యూఐ మండల కమిటీ సభ్యుడు ఎండి సమీరుద్దీన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఛత్రోన్ కీ గూంజ్' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. దేశంలో విద్యా వ్యవస్థ తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు కష్టపడి చదివి పరీక్షలు రాసినా ఉద్యోగాలపై భరోసా లేకపోవడం దురదృష్టకరమన్నారు. పేపర్ లీక్‌లు, అవినీతి, నియామకాల ఆలస్యం యువత ఆశయాలను దెబ్బ తీస్తున్నాయని విమర్శించారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడొద్దని, పారదర్శకంగా పరీక్షలు నిర్వహించి, ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు విద్యా వ్యవస్థలోని లోపాలను ప్రస్తావిస్తూ పేపర్ లీక్‌ల నివారణ, నియామక ప్రక్రియ వేగవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ చేవెళ్ల మండల కమిటీ సభ్యులు ఎండి ఇర్ఫాన్, జావీద్, అజర్, శ్యామ్, రాహుల్‌తో పాటు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

# పురాతన నల్ల పోచమ్మ ఆలయాన్ని కూల్చే ప్రయత్నాలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం

## ప్రజల మనోభావాలను దెబ్బతీసే నిర్ణయాలు తగవని అధికారులకు హెచ్చరిక

## మూసాపేట్ చౌరస్తాలో ఆలయాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు....ఆలయ కమిటీతో సమావేశం





**కూకట్ పల్లి, జూలై 16**: కూకట్‌పల్లి నియోజకవర్గంలోని మూసాపేట్ చౌరస్తాలో ఉన్న అత్యంత పురాతన, భక్తుల ఆరాధ్య దైవంగా ప్రసిద్ధి చెందిన నల్ల పోచమ్మ అమ్మవారి దేవాలయాన్ని గురువారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులతో సమావేశమై ఆలయానికి సంబంధించిన తాజా పరిణామాలపై వివరాలు తెలుసుకున్నారు. జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు ఆలయాన్ని తొలగించే చర్యలకు సిద్ధమవుతున్నారనే సమాచారాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దశాబ్దాల చరిత్ర కలిగిన ఈ ఆలయం వేలాది మంది భక్తులకు ఆధ్యాత్మిక కేంద్రంగా నిలిచిందని, ప్రజలు కొంగుబంగారంగా భావించి భక్తిశ్రద్ధలతో కొలిచే అమ్మవారి ఆలయాన్ని కూల్చివేయడం ఏ మాత్రం సమంజసం కాదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "ఇలాంటి పురాతన దేవాలయాలను పరిరక్షించడం ప్రభుత్వంతో పాటు సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత. ప్రజల విశ్వాసాలకు, మనోభావాలకు గౌరవం ఇవ్వాలి. అభివృద్ధి పనులు అవసరమే అయినప్పటికీ, వాటి పేరుతో ఆధ్యాత్మిక, సాంస్కృతిక వారసత్వాన్ని ధ్వంసం చేయడం సరైన పద్ధతి కాదు" అని అన్నారు. అభివృద్ధి పనుల కోసం అవసరమైతే ప్రత్యామ్నాయ మార్గాలను పరిశీలించాలని, ఆలయానికి ఎలాంటి నష్టం జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆలయాన్ని తొలగించడం కాకుండా, భక్తుల మనోభావాలను గౌరవించేలా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని కోరారు. ప్రజల విశ్వాసాలతో ముడిపడి ఉన్న దేవాలయాల విషయంలో అధికారులు అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం మంచిది కాదని ఎమ్మెల్యే హెచ్చరించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ నల్ల పోచమ్మ అమ్మవారి దేవాలయాన్ని కూల్చివేసే చర్యలను తీవ్రంగా వ్యతిరేకిస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆలయ చరిత్ర, భక్తుల విశ్వాసం, ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులను ఎమ్మెల్యేకు వివరించారు. ఆలయ పరిరక్షణకు తన వంతు సహకారం అందించాలని కోరగా, ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి ఆలయ రక్షణ కోసం అవసరమైన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు తూము శ్రావణ్ కుమార్, పండాల సతీష్ గౌడ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, డివిజన్ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్, జిల్లా గోపాల్, ఆలయ ఈఓ మాణిక్ ప్రభు, ఆలయ కమిటీ చైర్మన్ బిక్షపతి గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ప్రజల విశ్వాసాలకు ప్రతీకగా నిలిచిన నల్ల పోచమ్మ అమ్మవారి దేవాలయాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, అభివృద్ధి పనులు, ప్రజల ఆధ్యాత్మిక భావాలను సమన్వయం చేస్తూ పరిష్కారం కనుగొనాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఈ సందర్భంగా అధికారులకు సూచించారు.

# ప్రజలు జీవించే హక్కును కాపాడాలి.!

### పౌర హక్కుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారాయణ రావు..!

### జీవో 641 ను వెంటనే రద్దు చేయాలి

### ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాంబల్ నాయక్



**కొత్తూర్ జులై 16 (ప్రజా జ్యోతి)** కొత్తూరు మండల పరిధిలోని సిద్దాపూర్ గ్రామంలో ఏర్పాటు చేయనున్న డంపింగ్ యార్డును వెంటనే రద్దు చేయాలని ప్రజలు జీవించే హక్కును కాపాడాలని డిమాండ్ చేస్తు సిద్దాపూర్ గ్రామ శివారులో ఏర్పాటు చేయనున్న డంపింగ్ యార్డు స్థలంలో గ్రామస్తులతో పాటు గిరిజనులతో తెలంగాణ పౌర హక్కుల సంఘం రాష్ట్ర కమిటీ మరియు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నేతలు సమావేశమయ్యారు.సిద్దాపూర్ పరిసర గ్రామాలను తండాలను సందర్శించి నిజ నిర్ధారణ జరిపారు గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఐటి పరిశ్రమల కోసం రైతుల నుండి దాదాపు 300 ఎకరాల భూమిని సేకరించడం జరిగిందని కానీ ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఈ భూములలో ఐటీ పార్క్ మరియు ఇతర ఉపాధి పరిశ్రమలు కాకుండా ప్రజల జీవితాలను హరించే డంపింగ్ యార్డును ఏకో టౌన్షిప్ పేరుతో ఏర్పాటు చేయాలని జీవో 641 విడుదల చేయడం జరిగిందని ఈ డంపింగ్ ఏర్పాటు చేయడం వల్లనా దాదాపు 7 మండలాలలోని 50 గ్రామాలకు చెందిన ఆరు లక్షల మంది ప్రజలు ప్రత్యక్ష మరియు పరోక్ష ప్రభావానికి గురవుతున్నారని అంతేకాకుండా సిద్దాపూర్ గ్రామంలో ఉండే చెరువులు కలుషితమవుతూ ప్రజలకు వన్య ప్రాణులకు మరియు ప్రకృతి వనరులు మొత్తం కలుషితమయ్యే అవకాశం ఉందని ఈ ప్రాంతం నుండి వ్యవసాయం చేసి హైదరాబాద్ కు కూరగాయలు పాలు ఎగుమతి చేయడం జరుగుతుందని ఈ డంపింగ్ యార్డ్ వల్ల ఆహార పదార్థాలు కూడా పూర్తిగా విషపూరితమయ్యే అవకాశం ఉందని ఇప్పటికే కొత్తూరు ఇండస్ట్రియల్ గా ప్రకటించినందున ఎన్నో కాలుష్యకారక పరిశ్రమలు ఏర్పాటుతో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని భూగర్భ జలాలు ఇప్పటికే కలుషితమయ్యాయని డంపింగ్ యార్డ్ వల్ల గాలి కాలుష్యంతో పాటు భూగర్భ జలాలు విషపూరితమైయై ఆందోళనలో ప్రజలు ఉన్నారని అత్యంత ప్రమాదమైన క్యాన్సర్ లాంటి వ్యాధులు మరింత విస్తరించే అవకాశం ఉందని కాబట్టి వెంటనే జీవో 641 ను రద్దు చేసి డంపింగ్ యార్డ్ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పౌర హక్కుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారాయణ రావు, సహాయ కార్యదర్శి తిరుమలయ్య,కమిటీ అధ్యక్షుడు మిట్టు నాయక్, సుభాన్,రాములు,వెంకటేష్,బాలయ్య,బస్వరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# సీడ్ స్వచ్ఛంద సంస్థ బిల్డ్ ఎక్స్ నేచర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్లాంటేషన్ డ్రైవ్ ప్రోగ్రాం






**అబ్దుల్లాపూర్ మెట్టు జూలై16(ప్రజాజ్యోతి)** అబ్దుల్లాపూర్ మెట్టు మండలం పరిధిలోని కుంట్లూరు,హయత్ నగర్ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో బుధవారం సీడ్ స్వచ్ఛంద సంస్థ,బిల్డ్ ఎక్స్ నేచర్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ప్లాంటేషన్ డ్రైవ్ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అబ్దుల్లాపూర్మెట్ మండల విద్యాశాఖ అధికారి నందిగామ జగదీశ్వర్, సీడ్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు, బిల్డ్ ఎక్స్ నేచర్ ఫౌండేషన్ నిర్వాహకులు,పాఠశాల సిబ్బందితో కలసి పాఠశాల ఆవరణలో ర్యాలీగా బయలుదేరి వెళ్లి మొక్కల పెంపకం సంరక్షణపై నినాదాలు చేస్తూ వెళ్లి మొక్కలు నాటి నీరు పోయడం జరిగింది.ఈ సందర్భంగా నందిగామ జగదీశ్వర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పర్యావరణ పరిరక్షణ పై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు సీడ్ స్వచ్ఛంద సంస్థ ఒక మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం అభినందనీయమన్నారు. మొక్కలు నాటగానే బాధ్యత తీరిపోలేదని నాటిన మొక్కలను సంరక్షించేందుకు ప్రతి విద్యార్థినీలు వాటి సంరక్షణ బాధ్యతను తీసుకోవాలన్నారు. అనంతరం బిల్డ్ ఎక్స్ నేచర్ ఫౌండేషన్ డైరెక్టర్ బ్రిజేష్ మాట్లాడుతూ మొక్కలు ప్రకృతికి ప్రాణధారమని ప్రతి విద్యార్థి కనీసం ఒక మొక్కను నాటి దాని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని సూచించారు. మొక్కలు పెరిగితే స్వచ్ఛమైన గాలి సమతుల్య వాతావరణం పచ్చని పరిసరాలు మనకు లభిస్తాయని ఆయన వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహనతో పాటు సామాజిక బాధ్యత పెంపొందించడమే లక్ష్యమన్నారు. అనంతరం సీడ్ స్వచ్ఛంద సంస్థ సీఈఓ మాట్లాడుతూ సీడ్ స్వచ్ఛంద సంస్థ గత 25 నెలలుగా పర్యావరణ పరిరక్షణలో పనిచేస్తుందని, అందులో భాగంగా మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణలో కూడా వాటి సంరక్షణలో కూడా బాధ్యత తీసుకుంటుందని, విద్యార్థులు వారి బాధ్యతను గుర్తించుకొని పర్యావరణ పరిరక్షణలో భాగంగా నాటిన మొక్కలను సంరక్షించడం, పాఠశాల విద్యార్థులతో పర్యావరణ పరిరక్షణ క్లబ్బులు ఏర్పాటు చేసి ప్రతినిత్యం మొక్కలకు నీరు అందించి వాటి పరిరక్షణకు చర్యలు చేపడతామని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణపై చిత్రలేఖనం, వ్యాఖ్యానంపై ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హై స్కూల్ అధ్యాపక బృందం, ప్రైమరీ స్కూల్ ఇన్చార్జి, బిల్డ్ ఎక్స్ నేచర్ ఫౌండేషన్ కోఆర్డినేటర్ శ్రేయ, సీడ్ స్వచ్ఛంద సిబ్బంది, బిల్డ్ ఎక్స్ నేచర్ ఫౌండేషన్ ప్రతినిధులు షెఫలీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతి పౌరుని ప్రాథమిక హక్కు ఓటు హక్కు సాయిజెన్ శేఖర్




**ఉప్పల్,జూలై,16(ప్రజా జ్యోతి):** హెచ్ఎంటినగర్ డివిజన్ పరిధిలోని 19 పోలింగ్ స్టేషన్ల లోని ఓటర్లకు సర్ ఎన్యుమరేషన్ దరఖాస్తు నింపేందుకు సహకరించేందుకు ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి సూచన లతో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ ఆధ్వర్యం లో హెచ్ఎంటి నగర్ డివిజన్లోని నాలుగు ప్రాంతాలలో హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేసి ఓటర్లకు సర్ ఎన్నిమరేషన్ ఫామ్ నింపేందుకు సహకరిస్తున్నాము. ఈ సందర్భంగా సాయిజన్ శేఖర్ మాట్లాడుతూ ఇప్పటికీ చాలావరకు ఓటర్లు వారి ఎన్యుమరేషన్ ఫామ్ తీసుకోలేదు తీసుకోలేనివారు ఇప్పటికైనా వారి బిఎల్ఓ ని కలిసి వారి ఫామ్ తీసుకొని తక్షణమే నింపి బి ఎల్ ఓ అందజేయాలని కోరారు.

ఈ కార్యక్రమం లో విట్టల్ యాదవ్ రఫిక్ బాయ్ పెంటన్న అశోక్ శ్రీనివాస్ కిట్టు సిరాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు

# ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో తప్పనిసరిగా ఉండాలి

## ప్రజాస్వామ్యానికి ఓటే పునాది

## తలకొండపల్లి మండలంలో 'ఎస్ఐఆర్' ప్రక్రియను పరిశీలించిన బిజెపి తల్లోజు ఆచారి





**తలకొండపల్లి,జూలై 15 (ప్రజాజ్యోతి)** కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులు,అధికారులు సమన్వయంతో విజయవంతంగా పూర్తి చేయాలని జాతీయ బిసి మాజీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి అన్నారు.తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్,తలకొండపల్లి,జంగారెడ్డి పల్లి,మెదక్ పల్లి,చంద్రధన,జూలపల్లి వెల్జాల్,దేవుని పడకల్ తో పాటు వివిధ గ్రామాలలో బిజెపి నాయకులు తో కలిసి గ్రామాలలో కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి గురువారం పరిశీలించారు.ఇంటింటికీ జరుగుతున్న ఎన్యూమరేషన్,ఓటర్ల నమోదు,వివరాల సవరణ,అవసరమైన పత్రాల సేకరణ ప్రక్రియను పరిశీలించి,బీఎల్ఓలు,అధికారులతో మాట్లాడి కార్యక్రమం పురోగతిని తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి మాట్లాడుతూ... ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రతి పౌరుడికి అత్యంత విలువైన రాజ్యాంగబద్ధమైన హక్కు అని అన్నారు.అర్హత కలిగిన ఒక్క ఓటరు పేరు కూడా జాబితా నుంచి తొలగిపోకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధతో పనిచేయాలని సూచించారు.గ్రామాల ప్రజలు కూడా తమ ఓటరు వివరాలను తప్పనిసరిగా పరిశీలించి,అవసరమైతే సవరణలు,మార్పులు చేసుకోవాలని కోరారు.ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తయ్యే వరకు ప్రజాప్రతినిధులు,అధికారులు,రాజకీయ పార్టీల ప్రతినిధులు,ప్రజలు సమిష్టిగా పనిచేస్తే ప్రతి అర్హుడికి ఓటు హక్కు అందుబాటులోకి వస్తుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తలకొండపల్లి మండల బిజెపి అధ్యక్షులు రవి గౌడ్,బిజెపి జిల్లా కార్యదర్శి శానమోని పాండు ప్రసాద్,బీజేవైఎం రాష్ట్ర నాయకులు నీలకంఠం పాండు,జూలపల్లి సర్పంచ్ శేఖర్ యాదవ్,కల్వకుర్తి బీజేవైఎం అసెంబ్లీ ఇన్చార్జ్ పద్మ అనిల్,రాంపూర్ గ్రామ బిజెపి అధ్యక్షులు కటికేల జంగయ్య యాదవ్,తలకొండపల్లి మాజీ ఎంపీటీసీ హేమరాజు,యువ నాయకులు ప్రవీణ్,మహేష్,యాదగిరి,జంగయ్య,సత్యనారాయణ,అనిల్,నవీన్ తదితరులున్నారు.

# ఆలివ్ స్వీట్స్ అధినేత దొరరాజు మాతృమూర్తి శాంతకుమారి మృతి పట్ల ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రగాఢ సంతాపం



**కూకట్ పల్లి, జూలై 16(ప్రజా జ్యోతి)** : ప్రముఖ వ్యాపార సంస్థ ఆలివ్ స్వీట్స్ అధినేత దొరరాజు మాతృమూర్తి శాంతకుమారి పరమపదించిన విషయం తెలుసుకున్న కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కోఆర్డినేటర్ సతీష్ అరోరా తో కలిసి వారు దొరరాజు నివాసానికి వెళ్లి, శాంతకుమారి పార్థివదేహానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం దొరరాజుతో పాటు వారి కుటుంబ సభ్యులను వ్యక్తిగతంగా పరామర్శించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఈ క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని సూచిస్తూ వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. శాంతకుమారి ఆత్మకు శాంతి చేకూరాలని, ఆ కుటుంబానికి ఈ తీరని లోటును భరించే మనోధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని ప్రార్థించారు. శాంతకుమారి మరణం కుటుంబ సభ్యులకు మాత్రమే కాకుండా, ఆమెను అభిమానించే బంధువులు, మిత్రులు, పరిచయస్తులకు కూడా తీవ్ర విషాదాన్ని మిగిల్చిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కుటుంబ విలువలు, ప్రేమాభిమానాలు, మానవీయతకు ప్రతీకగా నిలిచిన ఆమె జ్ఞాపకాలు చిరస్థాయిగా నిలిచిపోతాయని ఆయన అన్నారు. ఈ సందర్భంగా కోఆర్డినేటర్ సతీష్ అరోరా కూడా శాంతకుమారి మృతి పట్ల ప్రగాఢ విచారం వ్యక్తం చేస్తూ, దొరరాజు, వారి కుటుంబ సభ్యులకు తన సానుభూతిని తెలియజేశారు. ఈ దుఃఖ సమయంలో కుటుంబ సభ్యులకు తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ పరామర్శ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, వ్యాపార వర్గాల ప్రతినిధులు, అభిమానులు, బంధువులు, స్థానిక ప్రముఖులు పాల్గొని శాంతకుమారి పార్థివదేహానికి నివాళులర్పించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించిన జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు

**కూకట్‌పల్లి, ప్రశాంత్‌నగర్ డివిజన్లలో బీఎల్ఓల పనితీరుపై సమీక్ష**

**ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచన**



**కూకట్ పల్లి, జూలై 16 (ప్రజా జ్యోతి) :**ంభారత ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతున్న నేపథ్యంలో కూకట్‌పల్లి నియోజకవర్గంలోని పలు కేంద్రాలను అధికారులు, ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయిలో సందర్శించి ఏర్పాట్లు, బీఎల్‌ఓల పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా 249 కూకట్‌పల్లి డివిజన్‌లోని గాయత్రీనగర్ కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన ఎస్ఐఆర్ కేంద్రాన్ని జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు సందర్శించారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న బూత్ లెవల్ ఆఫీసర్లు (బీఎల్‌ఓలు) చేపడుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియను క్షుణ్ణంగా పరిశీలించి, ప్రజలకు వేగంగా, పారదర్శకంగా సేవలు అందించాలని సూచించారు. ఓటర్ల వివరాల నమోదు, సవరణ, మార్పులు, కొత్త దరఖాస్తుల స్వీకరణ వంటి ప్రక్రియలు సజావుగా సాగుతున్నాయా అనే అంశాలపై ఆరా తీశారు.

ఈ పరిశీలనలో కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు (జీవీఆర్) పాల్గొని, కేంద్రంలో ఉన్న సౌకర్యాలు, బీఎల్‌ఓల పనితీరు, ప్రజలకు అందుతున్న సేవలను పరిశీలించారు. కార్యక్రమం మరింత సమర్థవంతంగా కొనసాగేందుకు అవసరమైన సూచనలు చేశారు. అనంతరం ప్రశాంత్‌నగర్ డివిజన్‌లోని ఏవీబీపీ పురం ప్రాంతంలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని కూడా గొట్టిముక్కల వెంకటేశ్వర రావు (జీవీఆర్) సందర్శించారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న బీఎల్‌ఓలను కలిసి కార్యక్రమం అమలు తీరును తెలుసుకున్నారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దరఖాస్తుల స్వీకరణ, వివరాల సవరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత కీలకమైన ప్రక్రియ అని అన్నారు. ప్రతి అర్హత కలిగిన ఓటరు తన పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా చూసుకోవాలని, వివరాల్లో ఏవైనా తప్పులు ఉంటే వెంటనే సవరించుకోవాలని ప్రజలకు సూచించారు. బీఎల్‌ఓలు ప్రజలకు పూర్తి సహకారం అందిస్తూ, ప్రతి దరఖాస్తును నిబంధనల ప్రకారం పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు కావేటి నాగార్జున, ప్రశాంత్‌నగర్ డివిజన్ అధ్యక్షులు చందర్ రావు, కూకట్‌పల్లి డివిజన్ మాజీ అధ్యక్షులు మేకల రమేష్, ఆర్. వాసు, ఫాల్గుణ రావు, సతీష్ తదితర కాంగ్రెస్ నాయకులు, బీఎల్‌ఓలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ఎస్ఐఆర్ కార్యక్రమం ద్వారా ఓటరు జాబితాను మరింత కచ్చితత్వంతో రూపొందించడం, అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించడం లక్ష్యమని అధికారులు పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఓటరు వివరాలను తప్పనిసరిగా పరిశీలించి అవసరమైన సవరణలు చేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# అందరికీ బీమా లక్ష్యంగా ఐఆర్డీఏఐ కామిక్ బుక్ సిరీస్ ఆవిష్కరణ



**హైదరాబాద్, జూలై 16 (ప్రజా జ్యోతి) :** జాతీయ బీమా అవగాహన దినోత్సవం సందర్భంగా జీవిత బీమాపై అవగాహన పెంచేందుకు కన్స్యూమర్ అవేర్‌నెస్ కామిక్ బుక్ సిరీస్ ను ఐఆర్డీఏఐ ఛైర్మన్ అజయ్ సేథ్ ఆవిష్కరించినట్లు నిర్వాహకులు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ ఐఏసీ-లైఫ్ చైర్‌పర్సన్ కమ్లేష్ రావు, లైఫ్ ఇన్సూరెన్స్ కౌన్సిల్ సెక్రటరీ జనరల్ ఆదిత్య గుప్తా బీమాను ప్రతి కుటుంబానికి చేరవేయాలనే లక్ష్యాన్ని పునరుద్ఘాటించారని తెలిపారు. సుప్రియా పాత్రతో రూపొందిన ఈ కామిక్స్‌లో ఎండబ్ల్యూపీ, డబ్ల్యూఓపీ, క్రిటికల్ ఇల్నెస్ రైడర్లు వంటి అంశాలను సులభంగా వివరించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసీ ఎండీ దొరైస్వామి, పిఎన్బీ మెట్ లైఫ్ ఎండీ, సీఈఓ సమీర్ బన్సల్, ఇండియాఫస్ట్ లైఫ్ ఇన్సూరెన్స్ ఎండీ, సీఈఓ రుషభ్ గాంధీ పాల్గొనగా, చర్చను సోనియా షెనాయ్ నిర్వహించారని తెలిపారు. 2025-26లో జీవిత బీమా రంగం కొత్త వ్యాపార ప్రీమియంలో 15.7 శాతం వృద్ధి, 2.83 కోట్ల పాలసీలు నమోదు అయినట్లు ఆయన వెల్లడించారు.

# ఉప్పల్ నియోజకవర్గఓ కాంగ్రెస్ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి ని కలిసిన ఆర్యవైశ్య సంఘం నాయకులు,

**ఉప్పల్,జులై16,(ప్రజాజ్యోతి):** ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి ని ఉప్పల్ ఆర్యవైశ్య సంఘం నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు,ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఉప్పల్ ఆర్యవైశ్య సంఘం కార్యవర్గ సభ్యులను శాలువాతో సత్కరించి అభినందించారు.ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, "ఆర్యవైశ్యుల అభివృద్ధి, సంక్షేమం కోసం నేను నిరంతరం కృషి చేస్తాను. ఆర్యవైశ్యులకు ఏదైనా సమస్య వస్తే నా దృష్టికి తీసుకురండి, వెంటనే పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటాను"లి అని హామీ ఇచ్చారు."ఆర్యవైశ్యులకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం. ఆర్యవైశ్యులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. ప్రభుత్వం తరపున ఎలాంటి సహకారం కావాలన్నా నేను అందిస్తాను" అని తెలిపారు,ఈ కార్యక్రమం లో అధ్యక్షులు బిక్కుమళ్ళ సంతోష్ గుప్తా,ప్రధాన కార్యదర్శి



పాలడుగు సంపత్ గుప్తా,రేణిగుంట కిరణ్ కుమార్ గుప్తా ట్రెజరర్,బిక్కుమళ్ళ సంతోష్ గుప్తా జాయింట్ సెక్రటరీ,తోడుపునూరి మహేష్ గుప్తా ,జాయింట్ ట్రెజర్ బిక్కుమల్ల రమేష్ గుప్తా మాశెట్టి రాఘవేంద్ర గుప్తా ఆర్ నరేష్



గుప్తా, బి,జగన్ గుప్తా బి రవి,కసంసంతోష్ ,శ్రీనివాస్ గౌరిశెట్టి, యస్ నవీన్ గుప్తా బి నవీన్ గుప్తా,బి శ్రీకాంత్ జి .శ్రీకాంత్,కె .శ్రీనివాస్ ,బి . హరీష్ ,ఉప్పు శంకర్,వేణు గోపాల్,శివ కృష్ణ తదితరులు పాల్గొన్నారు,

# ప్రమాదకర విద్యుత్ తీగలు తొలగించాలి

**సిపిఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్**


**విద్యుత్ శాఖ ఏడీకి వినతి అందజేత**



**చేవెళ్ల జూలై 16(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండలం అల్లవాడ గ్రామపంచాయతీ పరిధిలోని జాలగూడలో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ తీగలను తొలగించి నూతన లైన్ ఏర్పాటు చేయాలని సీపీఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్ విద్యుత్ శాఖ ఏడీకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జలగూడ గ్రామంలో ఇళ్లపై, ఇళ్లకు అత్యంత సమీపంలో విద్యుత్ తీగలు ఉండటంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని తెలిపారు. ఇటీవల మాల అనంతయ్యకు విద్యుత్ షాక్ తగిలి ప్రాణాపాయం నుంచి బయటపడ్డాడని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ముందస్తు చర్యగా ప్రమాదకర తీగలను తొలగించి కొత్త లైన్ ఏర్పాటు చేయాలని కోరారు. దీనిపై ఏడీ సానుకూలంగా స్పందించి సమస్యను పరిష్కరించి లైన్ మార్పునకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దీంతో గ్రామస్తులు అధికారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అనంతయ్య, సత్తయ్య, నారాయణ, జంగయ్య, కిష్టయ్య, విజయ్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# జగన్నాథ స్వామి రథయాత్రలో పాల్గొన్న పీఏసీ ఛైర్మన్ గాంధీ

**శేరిలింగంపల్లి, జూలై 16 (ప్రజాజ్యోతి):** గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల నుండి గోపన్ పల్లి వరకు ఇస్కాన్ సైబరాబాద్ హరే రామ హరే కృష్ణ వారి ఆధ్వర్యంలో జరిగిన శ్రీ జగన్నాథ స్వామి రథ యాత్ర లో ఇస్కాన్ ప్రతినిధులతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన పిఏసి ఛైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పిఏసి ఛైర్మన్ గాంధీ మాట్లాడుతూ...ఇస్కాన్ రథ యాత్ర అనేది జగన్నాథ స్వామి, బలరాముడు, సుభద్రల పూజల కోసం నిర్వహించే ఒక వైభవోపేతమైన ఆధ్యాత్మిక ఉత్సవం. ఈ వేడుకల్లో భాగంగా అలంకరించిన భారీ రథాలను భక్తులు వీధుల్లో లాగుతూ భజనలు, సంకీర్తనలు చేస్తారు అని, ప్రపంచవ్యాప్తంగా ఉన్న భక్తులు అద్భుతమైన జగన్నాథ రథయాత్ర పండుగను జరుపుకుంటున్నారు.ఈ పవిత్రమైన రోజున, విశ్వనాథుడు తన ఆలయం నుండి కరుణతో బయటకు వచ్చి, కుల, మత, లేదా నేపథ్య భేదం లేకుండా ప్రతి ఒక్కరిపై తన ఆశీస్సులను కురిపిస్తాడు అని పిఏసి ఛైర్మన్ గాంధీ తెలియచేశారు.రథయాత్ర



యొక్క రహస్య హృదయం చాలామందికి రథయాత్ర ఒక గొప్ప రథయాత్రగా కనిపిస్తుంది.అయితే,గౌడీయ వైష్ణవులకు ఇది దైవిక ప్రేమ,విరహం (విప్రలంబ-భావం) యొక్క అత్యున్నత వ్యక్తీకరణకు ప్రతీక. రథాన్ని లాగడం యొక్క ఆధ్యాత్మిక అర్థం జగన్నాథుని రథపు తాళ్లు,భగవంతుడిని మన జీవితాల్లోకి ఆహ్వానించాలనే మన హృదయపూర్వక కోరికకు ప్రతీకగా నిలుస్తాయి. భక్తులు భక్తితో రథాన్ని లాగుతూ,జగన్నాథ స్వామి సమస్త అడ్డంకులను తొలగించి, వారి హృదయాలను పవిత్రపరిచి, కృష్ణ చైతన్యం మరియు ప్రేమపూర్వక భక్తి సేవ ద్వారా వారిలో తనను తాను సుస్థిరంగా స్థాపించుకోవాలని ప్రార్థిస్తారు .భగవంతుడు తన భక్తుల ప్రేమను స్వీకరించడానికి ఎల్లప్పుడూ ఆసక్తిగా ఉంటాడని రథయాత్ర మనకు గుర్తు చేస్తుంది అని పిఏసి ఛైర్మన్ గాంధీ తెలియచేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు మంత్రిప్రగడ సత్యనారాయణ, దూబే, అనిల్,ప్రభాకర్ రెడ్డి,ఇస్కాన్ ప్రతినిధులు తదితరలు పాల్గొనారు.

# రేగులకుంట చెరువులో నిర్మిస్తున్న నిర్మాణాలపై కలెక్టర్ తాసిల్దారులకు ఫిర్యాదు

**జనం కోసం అధ్యక్షులు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి**



**శేరిలింగంపల్లి,జూలై 16 (ప్రజాజ్యోతి):** రేగుల కుంట, దీప్తిశ్రీనగర్, హాఫీజ్ పేట, సర్వే.నెంబర్. 151 చెరువులో నిర్మిస్తూ సర్వే.నెంబర్ 150 దీప్తిశ్రీనగర్ బైనెంబర్ పై నిర్మిస్తున్న పూర్తి స్థాయి సమాచారాన్ని సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం ఇవ్వాలని శేరిలింగంపల్లి డిప్యూటీ కలెక్టర్, తహసీల్దార్ మహిపాల్ రెడ్డి ని కసిరెడ్డి భాస్కర్ రెడ్డి కోరడం జరిగింది. ఈ భారీ కుంభకోణం,సమాచారం, అవినీతిపై త్వరలో కలెక్టర్ కు పై అధికారులకు ఫిర్యాదు చేయడం జరుగుతుంది అని జనం కోసం అధ్యక్షులు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి తెలిపారు.

# పేద విద్యార్థులకు దుస్తులు ఇవ్వడం ఇష్టం లేని పంతులు


**నిర్మానుష ప్రాంతంలో సంచులలో నింపి పారవేసిన దృశ్యం**

**ప్రభుత్వ సంక్షేమానికి తూట్లు**

**-కూడుగుడ్డ అనే నినాదానికి తూట్లు పొడిచిన దుర్మార్గుడు**

**తాండూరు బైపాస్ రోడ్డు మార్గంలో రెండు సంచులలో విద్యార్థుల ఏకరూప దుస్తులు దర్శనం**





**తాండూరు జులై 16 ప్రజా జ్యోతి :-** ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న పేద విద్యార్థులకు ప్రభుత్వం ద్వారా ఏటా రెండు జతల దుస్తులు ఇవ్వడం ఇష్టం లేని కొందరు ప్రభుత్వ ఉపాధ్యాయులు (పంతుళ్ళు) ఓ నిర్మాణస్య ప్రాంతంలో సంచులకు సంచులే పారవేశారు. సరిగ్గా పరిశీలన చేస్తే వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణ శివారులోని బైపాస్ రోడ్డు మార్గంలో పేద విద్యార్థుల దుస్తులు ఇక్కడ దర్శనమిస్తాయి. గురువారం రోజు కనిపించిన ఈ దృశ్యం పేద కుటుంబాల్లో కంటతడి పెడుతుంది. తినడానికి ఓ పూట భోజనం ఏడాదికి రెండు జతల ఏకరూప దుస్తులు అందించడం కూడా చేతకాని ప్రభుత్వ ఉపాధ్యాయుడి దుర్మార్గపు స్థితిని ఎలా అంచనా వేయాలో అర్థం కావడం లేదంటూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోని పేద విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అందించే దుస్తులను ఇవ్వడం కూడ ఇష్టం లేని కొందరు కావాలనే ఇలా నిర్మానుష్య ప్రాంతంలో సంచులలో నింపి ఉన్న మాదిరిగానే పారవేసిన దృశ్యం వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణ శివారు బైపాస్ రోడ్డు మార్గంలో కనిపించి అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది.

రెండు సంచులలో ఉన్న విద్యార్థుల ఏకరూప దుస్తులు సుమారు 100 మంది విద్యార్థులకు సరిపడా నీలి రంగు చెక్స్ షర్టులు, నేవీ బ్లూ ప్యాంట్లు,బాలికల గౌన్ లు అందులో కనిపించడం ఆశ్చర్యం కలిగించింది. గ్రామీణ పట్టణ పేద విద్యార్థులకు ప్రభుత్వం అందించే సంక్షేమానికి తూట్లు పొడిచే ఈ చర్యను స్థానికులు తీవ్రంగా ఖండించారు. కూడుగుడ్డ అనే నినాదానికి తూట్లు పొడిచిన ఈ దుర్మార్గుడిని వెంటనే గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.పేద పిల్లల చదువుకు అండగా ఉండాల్సిన వారే ఇలా నిర్లక్ష్యం చేస్తే ఎలా అని ప్రశ్నిస్తున్నారు. ఈ ఘటనపై విద్యాశాఖ ఉన్నతాధికారులు స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.తాండూరు బైపాస్ రోడ్డు వద్ద పారవేసి ఉన్న పేద విద్యార్థుల ఏకరూప యూనిఫామ్ దుస్తుల సంచులు. ఇలాంటి చర్యలపై విద్యాశాఖ అధికారులు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్థానికులు చర్చించుకుంటున్నారు.

# జోన్ కమిషనర్ రాధిక గుప్త(ఐఏఎస్) ను కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్,జులై16,(ప్రజాజ్యోతి):** ఉప్పల్ నియోజకవర్గంలోని వివిధ అభివృద్ధి పనుల కోసం అవసరమైన నిధులను మంజూరు చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జోన్ కమిషనర్ రాధిక గుప్త (ఐఏఎస్)ను కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న రోడ్లు,పారిశుద్ధ్యం, వీధి దీపాలు తదితర మౌలిక వసతుల అభివృద్ధి పనులకు తగిన నిధులు కేటాయించి, పనులను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే కోరారు. ఉప్పల్ నియోజకవర్గ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటూ, అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేయడానికి కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్ అవసరాలకు తగిన రీతిలో మౌలిక సదుపాయాల అభివృద్ధి

## రూపొందించాల్సిన ప్రణాళికపై అవగాహన కల్పిస్తోన్న నరెడ్కో తెలంగాణ



**శేరిలింగంపల్లి,జూలై 16 (ప్రజాజ్యోతి):** పట్టణ కేంద్రాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నందున, నీరు, పారిశుధ్యం, భవన మౌలిక సదుపాయాల వ్యవస్థలపై డిమాండ్లు పెరుగుతున్నాయి.ఈ నేపథ్యంలో ఆధునిక అభివృద్ధికి మెకానికల్, ఎలక్ట్రికల్ మరియు ప్లంబింగ్ (ఎంఈపి) సేవల సమర్థవంతమైన ప్రణాళిక , ఏకీకరణ ఆవశ్యకత నానాటికీ పెరుగుతోంది. నరెడ్కో తెలంగాణ, ఇండియన్ ప్లంబింగ్ అసోసియేషన్ (ఐపిఏ) హైదరాబాద్ చాప్టర్‌తో కలిసి బేసిక్ రిక్వయిర్మెంట్ అఫ్ ఎంఈపి సర్వీసెస్ ఒ కో ఆర్డినేషన్ విత్ ఆర్కిటెక్ట్స్ ఒ అదర్ కన్సల్టెంట్స్(ఎంఈపి సేవల ప్రాథమిక ఆవశ్యకత ఒ ఆర్కిటెక్ట్‌లు ఇతర కన్సల్టెంట్‌లతో సమన్వయం) అనే అంశంపై ఒక వర్క్‌షాప్‌ను నిర్వహించింది. సమర్థవంతమైన, పర్యావరణ అనుకూలమైన,పటిష్టమైన అభివృద్ధిని రూపొందించడంలో ఎంఈపి వ్యవస్థల పాత్రపై అవగాహన కల్పించడానికి ఈ వర్క్‌షాప్‌లో డెవలపర్లు,ఆర్కిటెక్ట్‌లు, కన్సల్టెంట్‌లు, పరిశ్రమ నిపుణులు పాల్గొన్నారు.నివాస వాణిజ్య ప్రాజెక్టుల దీర్ఘకాలిక పనితీరు,పర్యావరణ అనుకూలతను నిర్ణయించడంలో కీలక పాత్ర పోషించే ప్రారంభ దశ మౌలిక సదుపాయాల ప్రణాళిక,నీటి నిర్వహణ వ్యవస్థలు,భాగస్వాముల సమన్వయంపై పరిశ్రమ అవగాహనను విస్తృతం చేయడంపై ఈ కార్యక్రమం దృష్టి సారించింది. ప్రాజెక్ట్ భాగస్వాముల మధ్య సమన్వయం లోపించడం, ఎంఈపి ఏకీకరణలో జాప్యం, నీటి నిర్వహణ మౌలిక సదుపాయాలపై తగినంత శ్రద్ధ చూపకపోవడం వంటివి తరచుగా ప్రాజెక్ట్ లోపాలకు, అధిక జీవితకాల వ్యయాలకు , భవనాలకు కార్యాచరణ సవాళ్లకు దారితీస్తాయని పరిశ్రమ నిపుణులు పేర్కొన్నారు. సమర్థవంతమైన ప్రాజెక్ట్ అభివృద్ధికి ముందస్తు ఎంఈపి ప్రణాళిక అత్యవసరం ఇనీషియల్ ఎంఈపి ఫుట్ ప్రింట్ రిక్వైర్మెంట్స్ ఎట్ ది ప్రాజెక్ట్ బిగినింగ్ స్టేజ్ ప్రాజెక్ట్ ప్రారంభ దశలో ప్రాథమిక ఎంఈపి కార్యనిర్వాహక అవసరాలు అనే అంశంపై జరిగిన ఒక సెషన్‌లో, ఇండియన్ ప్లంబింగ్ అసోసియేషన్ సభ్యులు సంజయ్ భిలారే, ప్రాజెక్ట్ ప్రణాళిక యొక్క తొలి దశలలోనే ఎంఈపి అంశాలను ఏకీకృతం చేయవలసిన ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు.డిజైన్ దశలోనే యుటిలిటీ షాఫ్ట్‌లు, పరికరాల గదులు, ప్లంబింగ్ నెట్‌వర్క్‌లు మరియు విద్యుత్ మౌలిక సదుపాయాల అవసరాలను గుర్తించడం ద్వారా, ప్రాజెక్ట్ జీవితకాలంలో తరువాతి దశలో ఖరీదైన మార్పులను ఎలా తగ్గించవచ్చో ఈ సెషన్‌లో చర్చించారు.భవన పనితీరును మెరుగుపరచడానికి, ప్రాజెక్ట్ సామర్థ్యాన్ని పెంచడానికి, నిర్మాణ సమయంలో సమన్వయ సవాళ్లను నివారించడానికి డెవలపర్లు, ఆర్కిటెక్టులు, స్ట్రక్చరల్ ఇంజనీర్లు మరియు ఎంఈపి కన్సల్టెంట్ల మధ్య మరింత సన్నిహిత సహకారం అవసరాన్ని కూడా ఈ చర్చ నొక్కి చెప్పింది.

# ఐదు ప్రధాన దేవాలయాల్లో దివ్య వ్యర్థాల సేకరణ ప్రత్యేక కార్యక్రమం

## సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో

**శేరిలింగంపల్లి, జూలై 16 (ప్రజాజ్యోతి):** , 2026: పర్యావరణ పరిరక్షణ, శాస్త్రీయ వ్యర్థాల నిర్వహణను ప్రోత్సహించే లక్ష్యంతో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) ఆధ్వర్యంలో 2026 జూలై 18 (శనివారం) ఉదయం 8:30 గంటల నుంచి 11:00 గంటల వరకు కార్పొరేషన్ పరిధిలోని ఐదు ప్రధాన దేవాలయాల్లో "దివ్య వ్యర్థాల సేకరణ కార్యక్రమం నిర్వహించబడుతుంది.ఈ కార్యక్రమాన్ని సీఎంసీ పారిశుద్ధ్య సిబ్బంది మరియు స్వచ్ఛంద సేవకులు సంయుక్తంగా నిర్వహించనున్నారు. దేవాలయాల్లో ఉత్పత్తి అయ్యే పూలు, ఆకులు, కొబ్బరి చిప్పలు,ఇతర పూజా సామగ్రి వంటి దివ్య వ్యర్థాలను శాస్త్రీయంగా సేకరించడం, వేరు చేయడం, పునర్వినియోగం చేయడం మరియు పర్యావరణ హిత విధానాల్లో నిర్వహించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం. ఈ కార్యక్రమం క్రింది దేవాలయాల్లో నిర్వహించబడుతుంది: సీతా రామాంజనేయ స్వామి దేవాలయం, వైట్‌ఫీల్డ్స్, కొండాపూర్ మాధాపూర్ సర్కిల్ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం, సెవెన్ హిల్స్ రోడ్, నిజాంపేట్ ఆల్విన్ కాలనీ సర్కిల్ శివాలయం, కొంపల్లి సర్కిల్ సాయి బాబా దేవాలయం, పీకాక్ జంక్షన్ సమీపంలో, ప్రగతి నగర్ నిజాంపేట్ సర్కిల్ శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం, రైల్వే అండర్‌పాస్ సమీపంలో, మేడ్చల్ సర్కిల్ కార్యక్రమంలో సేకరించిన దివ్య వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో వేరు చేసి, అధీకృత రీసైక్లింగ్ సంస్థల ద్వారా పర్యావరణానికి అనుకూలంగా ప్రాసెస్ చేయడం జరుగుతుంది. దీని ద్వారా కాలుష్యాన్ని తగ్గించడంతో పాటు, పూజా వ్యర్థాల సుస్థిర నిర్వహణకు ప్రోత్సాహం లభిస్తుంది. ఈ సందర్భంగా దేవాలయ నిర్వహణ కమిటీలు, రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ స్వచ్ఛంద సేవకులు, భక్తులు మరియు ప్రజలందరూ ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని, పరిశుభ్రమైన, హరితమయమైన మరియు పర్యావరణ హితమైన సైబరాబాద్ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

# ప్రజలందరిపై ఆ జగన్నాథుని కృపాకటాక్షాలు ఉండాలి

## రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

## కాటేదాన్ టీఎన్జీవోస్ కాలనీలో ఘనంగా జగన్నాథ రథయాత్ర

## ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రత్యేక పూజలు

**రాజేంద్రనగర్, జూలై 16 (ప్రజా జ్యోతి)** ప్రజలందరిపై ఆ జగన్నాథుని కృపాకటాక్షాలు ఉండాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం కాటేదాన్ టీఎన్జీవోస్ కాలనీలో అత్యంత భక్తిశ్రద్ధలతో, కన్నుల పండువగా జరిగిన శ్రీ జగన్నాథ స్వామి వారి రథయాత్ర మహోత్సవం. ఈ మహోత్సవానికి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని స్వామి వారి రథాన్ని లాగి యాత్రను లాంఛనంగా ప్రారంభించారు. రథయాత్రకు ముందు ఉత్సవ మూర్తులకు ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితుల ఆశీర్వచనాలు అందుకున్నారు. గోవింద నామస్మరణలు, భజనల మధ్య కాలనీ వాసులు, భక్తులతో కలిసి రథయాత్రలో ఆయన ఉత్సాహంగా అడుగులు వేశారు. భక్తుల కోలాహలంతో టీఎన్జీఓస్ కాలనీ ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ సాక్షాత్తు ఆ పూరీ జగన్నాథ స్వామి వారి రథాన్ని లాగే అదృష్టం దక్కడం నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాను. నియోజకవర్గ ప్రజలందరిపై ఆ జగన్నాథుని కృపాకటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని, ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని స్వామివారిని మనసారా ప్రార్థించాను అన్నారు. కాలనీవాసులు అందరూ కలిసికట్టుగా ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో అభినందనీయం అన్నారు. ఇది ప్రజల్లో ఐకమత్యాన్ని శాంతిని పెంపొందిస్తుందని పేర్కొన్నారు.
అలాగే ఈ ఉత్సవాలను ఇంత ఘనంగా నిర్వహించిన ఆలయ కమిటీకి, నిర్వాహకులకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, టీఎన్జీవోస్ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# వన్ వార్డ్ ఎవ్రీ డే నార్సింగి వార్డులో పౌర సమస్యలను సమీక్షించిన కమిషనర్

## సైబరాబాద్ మునిసిపల్ కమిషనర్ సృజన ఐఏఎస్

శేరిలింగంపల్లి, జూలై 16 (ప్రజాజ్యోతి): సైబరాబాద్ వన్ వార్డ్ ఎవ్రీ డే కార్యక్రమంలో భాగంగా సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్,జోనల్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్ మరియు సంబంధిత విభాగాల అధికారులతో కలిసి శేరిలింగంపల్లి జోన్, నార్సింగి సర్కిల్ పరిధిలోని నార్సింగి వార్డును సందర్శించి పౌర సమస్యలను సమీక్షించారు.ఈ సందర్భంగా కమిషనర్ రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ల ప్రతినిధులు, స్థానిక ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వార్డులోని పౌర సదుపాయాలు,మౌలిక వసతులకు సంబంధించిన పలు అంశాలను సమీక్షించారు.ముస్కిన్ చెరువులోకి చేరుతున్న మురుగునీటిని మళ్లించడం,చెరువు పునరుద్ధరణ,ఎటికిన్ చెరువు అభివృద్ధి, సుందరీకరణ,వీధుల స్వీపింగ్ సేవల మెరుగుదల, వీధి దీపాల ఏర్పాటు, దోమల నివారణ, వీధి కుక్కల నియంత్రణ వంటి అంశాలను స్థానికులు కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు.అదేవిధంగా కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు పూర్తి చేయడం, ఎస్ఎన్ డిపి పథకం కింద స్టార్మ్ వాటర్ డ్రెయిన్ల రీమోడలింగ్, వివిధ కాలనీల్లో బీటీ



రోడ్లు, భూగర్భ డ్రైనేజీ పనులు, సిబ్బంది కొరత ఉన్న ప్రాంతాల్లో పారిశుద్ధ్య సేవలను బలోపేతం చేయడం, సమీపంలో యూ-టర్న్ ఏర్పాటు, రహదారులు, స్టార్మ్ వాటర్ డ్రెయిన్లు, ఫుట్‌పాత్‌లపై ఆక్రమణల తొలగింపు, అక్రమ బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరారు.ప్రజలు ప్రస్తావించిన సమస్యలను పరిశీలించి, సంబంధిత శాఖలు మరియు లైన్ ఏజెన్సీలతో సమన్వయం చేసుకుని ప్రాధాన్యతా పనులను త్వరితగతిన చేపట్టాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు.వన్ వార్డ్ ఎవ్రీ డే కార్యక్రమం ద్వారా క్షేత్రస్థాయిలో పౌర సమస్యలను నేరుగా తెలుసుకుని, ప్రజలతో నిరంతరం మమేకమవుతూ వార్డు స్థాయి ప్రాధాన్యతలపై వేగంగా చర్యలు చేపట్టడం లక్ష్యమని కమిషనర్ పేర్కొన్నారు.

# గోపాల్ రావు కి శుభాకాంక్షలు తెలిపిన రంగారెడ్డి జిల్లా అర్బన్ బిజెపి నాయకులు

## బీజేపీ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేస్తా

## రంగారెడ్డి జిల్లా అర్బన్ బిజెపి అధికార ప్రతినిధి గోపాల్ రావు



**కూకట్ పల్లి, జూలై 16 (ప్రజా జ్యోతి) :** ఇటీవలే రంగారెడ్డి జిల్లా అర్బన్ బిజెపి అధికార ప్రతినిధిగా నియమితులైన గోపాల్ రావు కి రంగారెడ్డి జిల్లా బిజెపి కోశాధికారి కృష్ణంరాజు, గోపాల్ రావు నివాసంలో గోపాల్ రావు కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గోపాల్ రావు మాట్లాడుతూ ఈ బాధ్యతను నాకు అప్పగించడం పట్ల బిజెపి పార్టీ నాయకత్వం నాపై ఉంచిన విశ్వాసానికి నేను ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని, నా రాజకీయ ప్రస్థానంలో అండగా నిలిచిన ప్రతి నాయకుడు, కార్యకర్త, మిత్రుడు, శ్రేయోభిలాషి, బిజెపి కుటుంబ సభ్యులందరికీ పేరుపేరున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. బీజేపీ పార్టీ సిద్ధాంతాలు, ప్రజాస్వామ్య విలువలు, సామాజిక న్యాయం, ప్రజా సంక్షేమమే నా రాజకీయ ప్రయాణానికి మార్గదర్శకాలు అని అన్నారు. పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడం, యువత, మహిళలు, అన్ని వర్గాల ప్రజలను బీజేపీ పార్టీకి మరింత చేరువ చేయడం, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం కోసం అంకితభావంతో పనిచేస్తానని అన్నారు. నాపై విశ్వాసం ఉంచి ఈ గౌరవప్రదమైన బాధ్యతను అప్పగించిన పార్టీ నాయకత్వానికి మరోసారి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ, ప్రజల సేవలో, బీజేపీ పార్టీ బలోపేతంలో ఎల్లప్పుడూ ముందుండి పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు శేషయ్య, మాజీ హైదర్ నగర్ బిజెపి అధ్యక్షులు నవీన్ గౌడ్ పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి రూ.4 లక్షల ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే



**తలకొండపల్లి,జూలై 15 (ప్రజాజ్యోతి)** నిరుపేదల ఆరోగ్య సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు.రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన ఈటమోని కృష్ణయ్య యాదవ్ అనారోగ్య కారణంగా బాధపడుతున్న విషయాన్ని మండల కేంద్రానికి చెందిన కంటెస్టెడ్ సర్పంచ్ అవంచ నర్సింహారెడ్డి ఇటీవల కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డికి వివరించారు.వెంటనే ఎమ్మెల్యే స్పందించి ఈటమోని కృష్ణయ్య యాదవ్ కు మెరుగైన చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.4 లక్షల ఎల్ఓసి మంజూరయ్యాయి.దీనికి సంబంధించిన ఎల్ఓసిని గురువారం వారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నివాసంలో ఆయన చేతులమీదుగా బాధిత కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది.తధానంతరం తలకొండపల్లి మండల కేంద్రానికి సిసి రోడ్లు,అండర్ డ్రైనేజీ నిర్మాణాలకై నిధులు మంజూరు చేయాలని కోరుతూ ఎమ్మెల్యేకు తలకొండపల్లి కంటెస్టెడ్ సర్పంచ్ అవంచ నరసింహారెడ్డి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి త్వరలోనే నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.అనంతరం మండలంలోని దేవుని పడకల్ తదితర గ్రామాలకు సంబంధించిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే నివాసంలో పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో తలకొండపల్లి కంటెస్టెడ్ సర్పంచ్ అవంచ నరసింహారెడ్డి,దేవుని పడకల్ మాజీ సర్పంచ్ కాడమోని శ్రీశైలం యాదవ్,చెన్నారం గ్రామ సర్పంచ్ రాజు నాయక్,మీసేవ మల్లేష్ తదితరులు ఉన్నారు.

# మొక్కలు నాటడమే కాదు.. సంరక్షణ కూడా మన బాధ్యత



**అబ్దుల్లాపూర్ మెట్టు జూలై16(ప్రజాజ్యోతి)** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, మొక్కలు నాటడం తోనే బాధ్యత పూర్తి కాదని వాటిని పెంచి సంరక్షించినప్పుడే ఆశించిన ఫలితాలు సాధ్యమవుతాయని అబ్దుల్లాపూర్ మెట్టు మండలం కుంట్లూరు మండల ప్రజా పరిషత్ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయురాలు అశ్విని అన్నారు. బుధవారం పాఠశాల ప్రాంగణంలో ఓ స్వచ్ఛంద సంస్థ ఏర్పాటుచేసిన మొక్కలు నాటే కార్యక్రమంలో ఆమె పాల్గొని విద్యార్థులతో కలిసి మొక్కలు నాటి వాటికి నీరు పోశారు.ఈ సందర్భంగా ఆమె విద్యార్థులకు మొక్కల పెంపకం వల్ల పర్యావరణ పరిరక్షణకు ఎలా మేలు చేకూరుతుందో విద్యార్థులకు వివరిస్తూ పెరుగుతున్న కాలుష్యాన్ని తగ్గించడంలో మొక్కలు కీలకపాత్ర పోషిస్తాయని, ప్రతి విద్యార్థి కనీసం ఒక మొక్కను దత్తత తీసుకొని నిత్యం నీరు పోస్తూ సంరక్షించాలని సూచించారు. మొక్కలు మనకు స్వచ్ఛమైన గాలి, నీడ,వర్షాలు,జీవ వైవిధ్యాన్ని అందించే ప్రకృతి వరాలని వివరించారు. పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరు మొక్కల పెంపకాన్ని జీవితంలో భాగంగా చేసుకోవాలని, నేటి చిన్న ప్రయత్నాలే రేపటి పచ్చని భవిష్యత్తుకు బాటలు వేస్తాయని ఆమె పేర్కొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఉత్సాహంగా కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటి వాటి సంరక్షణకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

# ఎస్ఐఆర్ పనులపై ఈఆర్ఓ నారాయణ్ అమిత్ ఐఏఎస్ క్షేత్ర పరిశీలన



**శేరిలింగంపల్లి,జూలై 16 (ప్రజాజ్యోతి):** ఈఆర్ఓ నారాయణ్ అమిత్, ఐఏఎస్ గురువారం శేరిలింగంపల్లి జోన్ పరిధిలో ఎస్ఐఆర్ – స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంపై నోడల్ అధికారులు, సూపర్‌వైజర్లతో క్షేత్ర పరిశీలన చేశారు.పరిశీలించిన ప్రాంతాలు...రాయదుర్గ, రెయిన్‌బో కాలనీ,పైలం కొంటీ, మస్జిద్‌బండ, ఖాజాగూడ, నానక్‌రాంగూడ, పటేల్ పార్క్, కొండాపూర్ ప్రభుత్వ పాఠశాల ఈఆర్ఓ ముఖ్య సూచనలు... డిజిటలైజేషన్.. సేకరించిన దరఖాస్తులను అదే రోజు ఆన్‌లైన్‌లో ఎంట్రీ చేయాలి. ఎటువంటి పెండింగ్ ఉండకూడదు. ఖచ్చితత్వం.. ఓటరు జాబితాలో డూప్లికేట్, తప్పుడు ఎంట్రీలు లేకుండా 100% స్వచ్ఛమైన జాబితా తయారు చేయాలి. అవగాహన ప్రజలకు ఎస్ఐఆర్ ప్రాముఖ్యత తెలియజేసి, అర్హులందరూ పేరు నమోదు చేసుకునేలా చూడాలి.నిర్దేశిత గడువులోపు ఎస్ ఐ ఆర్ పనులు పూర్తి చేయాలని అన్ని స్థాయి అధికారులను ఈఆర్ఓ నారాయణ్ అమిత్ ఐఏఎస్ ఆదేశించారు.

# కుత్బుల్లాపూర్, బహదూర్‌పల్లి డివిజన్‌లలో ఎస్ ఐ ఆర్ -2026 హెల్ప్ డెస్క్ కార్యక్రమాలను ప్రారంభించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి

**కుత్బుల్లాపూర్ జులై 16(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 286 కుత్బుల్లాపూర్ డివిజన్‌తో మరియు 294 బహదూర్‌పల్లి డివిజన్ గ్రామంలోని హనుమాన్ టెంపుల్ పరిధిలో ఏర్పాటు చేసిన ఎస్ ఐ ఆర్ 2026 హెల్ప్ డెస్క్ కార్యక్రమాలలో లికుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొని కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఓటర్లకు ఎస్ ఐ ఆర్ -2026 ప్రక్రియపై అవగాహన కల్పించడం, అవసరమైన సమాచారం అందించడం మరియు నమోదు ప్రక్రియలో సహాయ సహకారాలు అందించేందుకు హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతూ, ఎస్ ఐ ఆర్ -2026 కార్యక్రమం విజయవంతం కావడానికి ప్రతి కాంగ్రెస్ నాయకుడు, కార్యకర్త క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు. ఓటర్లకు అవసరమైన సహాయం అందించడంలో హెల్ప్ డెస్క్‌లు కీలక పాత్ర పోషిస్తాయని, ప్రతి అర్హులైన ఓటరు వివరాలు సక్రమంగా నమోదు అయ్యేలా అందరూ సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా కాంగ్రెస్ పార్టీ తరఫున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.




# లేబర్ కార్డులు రద్దు చేస్తామని బెదిరింపులకు వ్యతిరేకంగా ఛలో కలెక్టరేట్

కార్పొరేట్ కంపెనీలకు దాసోహం..కార్మికులకు అన్యాయం
కార్మికుల హక్కులను కాల రాయడం ప్రజాస్వామ్య విరుద్ధం
బీసీ డబ్ల్యూ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.లక్ష్మయ్య



**తలకొండపల్లి,జూలై 15 (ప్రజాజ్యోతి)**దకేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నాలుగు లేబర్ కోడ్లతో కార్మికుల హక్కులు దెబ్బతింటున్నాయని బీసీ డబ్ల్యూ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.లక్ష్మయ్య అన్నారు.జులై 20న "చలో కలెక్టర్" కార్యక్రమంలో భాగంగా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించనున్నట్లు తలకొండపల్లి బీసీ డబ్ల్యూ భవన నిర్మాణ కార్మికుల సంఘం,సిఐటియు అనుబంధ సంఘాలు ప్రకటించాయి.ఈ మేరకు గురువారం తలకొండపల్లి మండల కేంద్రంలోని వివేకానంద విగ్రహం వద్ద కరపత్రాలను విడుదల చేశారు.ఈ సందర్భంగా బీసీ డబ్ల్యూ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.లక్ష్మయ్య మాట్లాడుతూ....కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నాలుగు లేబర్ కోడ్లతో కార్మికుల హక్కులు దెబ్బతింటున్నాయని ఆరోపించారు.భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను ప్రైవేట్ కంపెనీలకు అప్పజెబుతున్నారని విమర్శించారు.రాష్ట్ర ప్రభుత్వం సి.ఎస్.సి హెల్త్ టెస్టుల పేరుతో రూ.750 కోట్లు దుర్వినియోగం చేసిందని,టెస్టులు చేయించకపోతే లేబర్ కార్డులు రద్దు చేస్తామని బెదిరిస్తోందని అన్నారు.లేబర్ అడ్డాల్లో కనీస సౌకర్యాలు,కార్మికులకు ఇండ్లు,పిల్లలకు స్కాలర్షిప్,పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.ధరల పెరుగుదల,విద్య-వైద్య ఖర్చులు పెరగడాన్ని నిరసిస్తూ జులై 20న జరిగే ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల సెంట్రింగ్ సంఘం అధ్యక్షులు కేతవత్ గోపాల్,మండల ప్రధాన కార్యదర్శి కె.మల్లేష్,సహాయ కార్యదర్శి ముత్యాలు,సెంట్రింగ్ మండల కోశాధికారి మల్లేష్,వెంకట్రావుపేట్ అధ్యక్షులు కె.కృష్ణయ్య,చుక్కాపూర్ అధ్యక్షులు కృష్ణయ్య,చుక్కాపూర్ ప్రధాన కార్యదర్శి జి.కనకయ్య,పోతుగంటి మల్లేష్,కిషోర్ డిప్లా నాయక్,కిషన్,మల్లేష్,యాదయ్య,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# హైడ్రా వేటలో రియల్ ఎస్టేట్ రాముడు టార్గెట్

## తెలంగాణ రాజకీయాల్లో తెర వెనుక ఏం జరుగుతోంది?

**హైదరాబాద్ :** హైదరాబాద్ మహానగరంలో చెరువుల సంరక్షణ, అక్రమ కట్టడాల కూల్చివేతలే ధ్యేయంగా దూసుకు పోతున్న హైడ్రా చర్యలు రోజురోజుకూ సరికొత్త పొలిటికల్ టర్న్ తీసుకుంటున్నాయి. కేవలం సాధారణ నిబంధనల ఉల్లంఘనల ఆధారంగానే కాకుండా, ఒక పక్కా వ్యూహం ప్రకారం బడా ప్రాజెక్టులపై హైడ్రా విరుచుకుపడుతుండటం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ముఖ్యంగా ప్రదీప్ బిల్డర్స్, సంధ్యా కన్స్ట్రక్షన్స్ అధినేత శ్రీధర్ రావుకు సంబంధించిన ప్రాజెక్టులతో పాటు మరికొన్ని ప్రతిష్టాత్మక నిర్మాణాలను హైడ్రా టార్గెట్ చేయడం వెనుక బలమైన రాజకీయ, ఆర్థిక కారణాలు ఉన్నాయనే చర్చ రియల్ ఎస్టేట్ వర్గాల్లో జోరందుకుంది.ఈ మొత్తం వ్యవహారంలో తెరపైకి వస్తున్న అత్యంత ఆసక్తికరమైన అంశం ఏమిటంటే.. హైడ్రా విరుచుకుపడుతున్న ఈ బడా ప్రాజెక్టులన్నింటికీ ఒక అంతర్గత లింక్ ఉందనే ప్రచారం సాగడం. ఈ లింక్ నేరుగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ వైపు కనెక్ట్ అవుతోందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఇటీవల సోషల్ మీడియా వేదికగా విసిరిన కొన్ని పరోక్ష విమర్శలు, రియల్ ఎస్టేట్ రాముడు అంటూ పెట్టిన నిక్ నేమ్ ఈ చర్చలకు మరింత ఆజ్యం పోశాయి. గత ప్రభుత్వ హయాంలో ఐటీ, మున్సిపల్ శాఖల నీడన సాగిన కొన్ని బడా రియల్ ఎస్టేట్ లావాదేవీల చిట్టా ఇప్పుడు బయటకు వస్తోందనే సంకేతాలు దీని ద్వారా వ్యక్తమవుతున్నాయి.నిజానికి బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగం ఊహించని స్థాయికి దూసుకెళ్లింది. ఈ క్రమంలోనే తెరవెనుక అనేక భారీ ఆర్థిక లావాదేవీలు, చెరువుల ఎఫ్‌టీఎల్ పరిధుల మార్పులు జరిగాయనే ఆరోపణలు ఉన్నాయి. నగరంలోని బడా రియల్ ఎస్టేట్ వ్యాపారులకు ఈ ఇన్ అండ్ అవుట్ లావాదేవీలపై, ఎవరెవరికి వాటాలు వెళ్లాయనే దానిపై పక్కా సమాచారం ఉంటుంది. అయితే, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పగ్గాలు చేపట్టిన తర్వాత, వ్యవస్థలో వచ్చిన మార్పుల వల్ల ఆయా సంస్థల అంతర్గత సమాచారం, పాత లీకులు కొత్త ప్రభుత్వ పెద్దల చేతికి చిక్కినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ లీకుల ఆధారంగానే, గత ప్రభుత్వానికి అత్యంత సన్నిహితంగా



ఉంటూ నిబంధనలను బేఖాతరు చేసిన సదరు బడా బిల్డర్ల ప్రాజెక్టులనే హైడ్రా ఇప్పుడు ప్రత్యేకంగా టార్గెట్ చేస్తోందనే అభిప్రాయం రాజకీయ విశ్లేషకులలో బలంగా వినిపిస్తోంది. ఇది కేవలం పర్యావరణ పరిరక్షణ మాత్రమే కాదు.. గత పాలకుల ఆర్థిక మూలాలను దెబ్బతీసే ఒక వ్యూహాత్మక పొలిటికల్ అటాక్ అని భావిస్తున్నారు. ఎక్కడైతే గత ప్రభుత్వ పెద్దల ప్రయోజనాలు లేదా బినామీ హస్తాలు ఉన్నాయని అనుమానాలు ఉన్నాయో, సరిగ్గా ఆయా కట్టడాల వద్దకే హైడ్రా బుల్డోజర్లు వెళ్తుండటం ఈ వాదనకు బలాన్ని చేకూరుస్తోంది.ఇప్పుడు అందరినీ వేధిస్తున్న అతిపెద్ద ప్రశ్న.. ఈ హైడ్రా వేట ఇంతటితో ఆగిపోతుందా? లేక తెరవెనుక ఏవైనా బ్యాక్ గ్రౌండ్ సెటిల్మెంట్లు జరుగుతాయా? అనేది. సాధారణంగా రియల్ ఎస్టేట్ రంగంలో ఇలాంటి భారీ దాడులు జరిగినప్పుడు, సదరు వ్యాపారులు నష్ట నివారణ చర్యల్లో భాగంగా ప్రభుత్వ పెద్దలతో సయోధ్య కుదుర్చుకునే ప్రయత్నాలు చేస్తుంటారనేది ఓ బహిరంగ రహస్యం. కానీ, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ విషయంలో అత్యంత కఠినమైన వైఖరిని ప్రదర్శిస్తున్నారు. చట్టాన్ని ఉల్లంఘించిన వారు ఎంతటి వారైనా వదిలేది లేదని ఆయన పదే పదే స్పష్టం చేస్తున్నారు. రాబోయే రోజుల్లో హైడ్రా నిజంగానే చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకుని, ఈ బడా ప్రాజెక్టుల వెనుక ఉన్న అసలైన సూత్రధారులను చట్టం ముందు నిలబెడుతుందా.. లేదా కేవలం రాజకీయ మైలేజ్ కోసమే ఈ రచ్చ సాగుతుందా అన్నది కాలమే నిర్ణయించాలి. హైడ్రా తీసుకుంటున్న ఈ దూకుడు నిర్ణయాలు అటు బీఆర్ఎస్ అగ్ర నాయకత్వానికి, ఇటు భాగ్యనగర రియల్ ఎస్టేట్ మాఫియాకు ఒక బలమైన హెచ్చరిక లాంటివని రాజకీయవర్గాలు గట్టిగా నమ్ముతున్నాయి.

# గ్రామాలపై కరెంట్ బిల్లుల భారమా

## కేంద్ర నిధులకు అడ్డుకట్టపై సర్పంచుల సంఘం అధ్యక్షుడు ఆగ్రహం



**వికారాబాద్ ప్రతినిధి, జూలై( ప్రజా జ్యోతి):** కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులను గ్రామపంచాయతీల కరెంట్ బిల్లులతో ముడిపెట్టడం సరైంది కాదని వికారాబాద్ జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు బి. రాములు ముదిరాజ్ తీవ్రంగా ఆక్షేపించారు. ఇప్పటికే అరకొర నిధులతో ఇబ్బందులు పడుతున్న గ్రామ సర్పంచులను రాష్ట్ర ప్రభుత్వం మరింత ఇబ్బందులకు గురిచేస్తోందని ఆయన విమర్శించారు. సర్పంచులు ఎన్నికై సుమారు ఆరు నెలలు గడిచినా ఇప్పటి వరకు ఒక్క రూపాయి నిధులు కూడా విడుదల చేయకపోవడం బాధాకరమని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో కేంద్రం నుంచి వచ్చే నిధులపై కూడా పరిమితులు విధించడం సమంజసం కాదని అన్నారు. గ్రామపంచాయతీ కరెంట్ బిల్లులు చెల్లించలేదని సర్పంచులపై చర్యలు తీసుకుంటామని బెదిరింపులకు దిగడం, పంచాయతీ కార్యదర్శులకు మెమోలు జారీ చేయడం వంటి చర్యలతో ప్రభుత్వం భయాందోళనలకు గురిచేస్తోందని ఆయన పేర్కొన్నారు. "అమ్మ పెట్టదు, అడుక్కునే అవకాశమూ ఇవ్వదు" అన్నట్లుగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని మండిపడ్డారు. ఇలాంటి విధానాలను వెంటనే విరమించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సర్పంచులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అవసరమైతే అందరూ సంఘటితంగా పోరాటం చేసి తమ హక్కులను సాధించుకుంటామని రాములు ముదిరాజ్సంష్పష్టం చేశారు.

# నిరుపేదలకు వరంగా మారిన ముఖ్యమంత్రి సహాయనిధి



**తలకొండపల్లి,జూలై 15 (ప్రజాజ్యోతి)** నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ వరంగా మారిందని ఏఎంసీ డైరెక్టర్ చర్ల వెంకట్ రెడ్డి,వెల్జాల్ మాజీ ఎంపీటీసీ శ్రీనివాసమూర్తిలు అన్నారు.తలకొండపల్లి మండలంలోని వెల్జాల్ గ్రామానికి చెందిన పురం చెన్నయ్య అనారోగ్య కారణంగా ప్రవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందారు.చికిత్స అనంతరం ప్రైవేట్ హాస్పిటల్ బిల్లులను కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు ఎంఏ.అజీజ్ కు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా సీఎం సహాయనిధి కొరకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి వివరించి ప్రైవేట్ హాస్పిటల్ బిల్లును అందజేయడం జరిగింది.గురువారం సీఎం సహాయనిధి నుండి లబ్జిదారునికి రూ.16వేల రూపాయల చెక్కు గురువారం మంజూరు చేయడం జరిగింది.ఈ మంజూరు చేసిన చెక్కును లబ్ధిదారునికి గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏఎంసి డైరెక్టర్ చర్ల వెంకట్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ శ్రీనివాసమూర్తి,వెల్జాల్ కంటెస్టెడ్ సర్పంచ్ లకుమల్ల అరుణ మల్లేష్ ఆధ్వర్యంలో అందజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఏ.అంజయ్య గౌడ్,ఎం.అంబాజీ,బి నర్సింలు,అజీజ్,టి.కృష్ణయ్య గౌడ్,వద్దే రాజు,జాఫర్,పులిజాల విష్ణు,ఎల్.రామకృష్ణ,ఎండి,రహమత్,వి.సాయి తదితరులున్నారు.

# శ్రీ జగన్నాథ స్వామివారి ఆశీస్సులతో ఘనంగా నిర్వహించిన రథయాత్ర మహోత్సవం




**కుత్బుల్లాపూర్ జులై 16(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్(పద్మా నగర్ డివిజన్)పరిధిలోని వివేకానంద నగర్, సాయి నగర్, ప్రసూన నగర్, మాణిక్య నగర్, సుదర్శన్ రెడ్డి నగర్, కాకతీయ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ జగన్నాథ స్వామివారి రథయాత్ర మహోత్సవంలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి,భక్తి, సమానత్వానికి ప్రతీకగా భావించే ఈ పవిత్ర రథయాత్రలో భక్తులతో కలిసి స్వామివారి రథాన్ని లాగి, అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రతి కుటుంబంపై శ్రీ జగన్నాథ స్వామివారి దివ్య అనుగ్రహం ఉండాలని ఆకాంక్షించిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి.

## బాసర సరస్వతి సన్నిధిలో అలరించిన అష్టావధానం

**బాసర :** బాసర సరస్వతి సన్నిధి లో అలరించిన అష్టావధానం మరియు ప్రత్యేక పూజా కార్యక్రమాలుశ్రీ వాగ్దేవి సంస్కృత భారతి ఆధ్వర్యంలో బాసర క్షేత్రంలోని జ్ఞాన సరస్వతి దేవాలయ సమీపంలో గల శివయోగి నిర్మల అంబయ్య సిద్ధాంతి సిద్ధాశ్రమ ము కోటి పార్థివశివలింగ శ్రీ మేధా దక్షిణామూర్తి సహిత ద్వాదశ జ్యోతిర్లింగమందిర మాసోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు, ఆధ్యాత్మిక, ధార్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ముందుగా దీపారాధన, కలశ స్థాపన ,విఘ్నేశ్వరశ్వర పూజ ,కోటి పార్థివ లింగ , శ్రీ మేధా దక్షిణామూర్తి సహిత ద్వాదశ జ్యోతిర్లింగములకు మహా రుద్రాభిషేకం పుష్పార్చన , బిల్వార్చన , గోపూజ ,గణపతి, నవగ్రహ, రుద్రహోమములు, భూదాన సంకల్ప పూజ, మహా అన్నదానము నిర్వహించారు.

# కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను సందర్శించిన జిల్లా డిసిహెచ్ఎస్ అనురాగిణి



**అబ్దుల్లాపూర్ మెట్టు జూలై16(ప్రజాజ్యోతి)** హయత్ నగర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను బుధవారం రంగారెడ్డి డిస్టిక్ కో ఆర్డినేషన్ హెల్త్ ఆఫీసర్ అనురాగిణి సందర్శించినట్లు హయత్ నగర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సుపరిండెంట్ రవీందర్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా అనురాగిణి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ పరిసరాలను పరిశీలించారు. ఆసుపత్రి అభివృద్ధికి కోసం తీసుకోవలసిన చర్యలపై ఆమె ఆసుపత్రి సిబ్బందికి తగు సూచనలు అందించడం జరిగింది. వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని అంటూ వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సీజనల్ వ్యాధుల నివారణ కోసం విలువైన మందులను పేషెంట్లకు అందుబాటులో ఉంచడం జరుగుతుందన్నారు. గర్భిణీ స్త్రీలు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, మందులను ఏ విధంగా వాడుకోవాలి అనే అంశాలపై వైద్య సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. డాక్టర్ గోపాల్, డాక్టర్ సంగీత్, డాక్టర్ కళ్యాణి, డాక్టర్ శృతి, డాక్టర్ ఉమాదేవి, డాక్టర్ స్వాతి, డాక్టర్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# అంగన్ వాడి కేంద్రానికి గుండె గణేష్ ముదిరాజ్ చేయూత



**శేరిలింగంపల్లి, జూలై 16 (ప్రజాజ్యోతి):** సేవే పరమో ధర్మః అని నమ్మిన సిద్ధాంతాన్ని పాటిస్తూ తనకున్న దాంట్లో ఇతరులకు సేవ చేస్తున్న మియాపూర్ డివిజన్ కు చెందిన బిజెపి సీనియర్ నాయకుడు గుండె గణేష్ ముదిరాజ్ గురువారం రోజు అంగన్‌వాడీ స్కూల్‌కు నా వంతుగా గ్యాస్ స్టవ్ మరియు ప్రెషర్ కుక్కర్ అందించడం జరిగిందనీ తెలిపారు. చిన్నారులకు మెరుగైన సౌకర్యాలు కల్పించే ఈ చిన్న సహాయంలో భాగస్వామి కావడం ఆనందంగా ఉందనీ ఆయన అన్నాడు. ఇతరులకు సహాయం చేసే అవకాశం ఇస్తున్న భగవంతుడికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని, తనకు సహకరిస్తున్న ప్రతిఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఆయన పేర్కొన్నాడు.

# అంగన్ వాడి కేంద్రానికి గుండె గణేష్ ముదిరాజ్ చేయూత



**శేరిలింగంపల్లి, జూలై 16 (ప్రజాజ్యోతి):** సేవే పరమో ధర్మః అని నమ్మిన సిద్ధాంతాన్ని పాటిస్తూ తనకున్న దాంట్లో ఇతరులకు సేవ చేస్తున్న మియాపూర్ డివిజన్ కు చెందిన బిజెపి సీనియర్ నాయకుడు గుండె గణేష్ ముదిరాజ్ గురువారం రోజు అంగన్‌వాడీ స్కూల్‌కు నా వంతుగా గ్యాస్ స్టవ్ మరియు ప్రెషర్ కుక్కర్ అందించడం జరిగిందనీ తెలిపారు. చిన్నారులకు మెరుగైన సౌకర్యాలు కల్పించే ఈ చిన్న సహాయంలో భాగస్వామి కావడం ఆనందంగా ఉందనీ ఆయన అన్నాడు. ఇతరులకు సహాయం చేసే అవకాశం ఇస్తున్న భగవంతుడికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని, తనకు సహకరిస్తున్న ప్రతిఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఆయన పేర్కొన్నాడు.

# కొత్తూరు మండల టూ వీలర్ సంఘం అధ్యక్షులుగా కే చందు..!



**నందిగామ, జూలై 16(ప్రజాజ్యోతి);** కొత్తూరు మండల టూ వీలర్ మెకానిక్ సంఘం నూతన అధ్యక్షులు నరసప్పగూడ గ్రామానికి చెందిన కొడిచెర్ల చందును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 2014 నుండి 2026 వరకు చందును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం అభినందనీయమని అన్నారు. నాపై నమ్మకంతో ఎన్నుకుని 12 సంవత్సరాలుగా మెకానిక్ లకు అండగా ఉంటున్నానని అన్నారు. ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు విక్రమ్ రెడ్డి, జర్నల్ సెక్రెటరీ రమేష్, శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ పెద్ద మరణం కుటుంబానికి తీరని లోటు

సర్పంచ్ ముచ్చర్ల సుగుణ సంపత్
మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత
ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా ఉంటాం



**యాచారం, జులై 16 (ప్రజాజ్యోతి):** కుటుంబంలో కుటుంబాన్ని పోషించే కుటుంబ పెద్ద మరణిస్తే కుటుంబ సభ్యుల్ని ఓదార్చడం ఎవరి సాధ్యం కాదని సర్పంచ్ ముచ్చర్ల సుగుణ సంపత్ చెప్పారు. మేడిపల్లిలో నాగిళ్ల మైసయ్య అనారోగ్యంతో ఉంటూ ఇటీవల ఆకస్మికంగా మృతి చెందారు. దశదినకర్మ సందర్భంగా సర్పంచ్ మృతుని కుటుంబాన్ని సందర్శించి ఓదార్చి ధైర్యపరిచారు. ఆదరణ కోల్పోయిన కుటుంబీకులకు ఆదరణగా ఉండేలా రూ. 7 వేల ఆర్థిక సాయం అందించారు. కుటుంబ పెద్ద మృతి కుటుంబానికి తీరని లోటని సర్పంచ్ చెప్పారు. ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలను ఆదుకోవడంలో ముందుంటామని చెప్పారు. భవిష్యత్తులో కుటుంబానికి మరింత అండగా ఉంటామని చెప్పారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ దెంది మధుకర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నల్లోల్ల గణేష్, నల్లోల్ల చంద్రయ్య, కొంగళ్ల చెన్నయ్య తదితరులు ఉన్నారు.

# యూత్ డిక్లరేషన్‌తో యువతను దగా చేసిన కాంగ్రెస్!

- హామీల అమలు కోసం 18న బీఆర్ఎస్ యువ సంగ్రామ సదస్సు
- నిరుద్యోగ యువత భారీగా తరలిరావాలని దేశమొల్ల ఆంజనేయులు, నాగేందర్ గౌడ్ పిలుపు



**చేవెళ్ల, జూలై 16 (ప్రజా జ్యోతి):** యూత్ డిక్లరేషన్ పేరుతో నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయకుండా మోసం చేసిందని బీఆర్ఎస్ నాయకులు నాగేందర్ గౌడ్, మాజీ ఇన్‌చార్జి దేశమొల్ల ఆంజనేయులు ఆరోపించారు. ఈ నెల 18న హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించే లి'యువ సంగ్రామ సదస్సు'లిను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గురువారం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు క్యామ మల్లేష్, నాగేందర్ గౌడ్, దేశమొల్ల ఆంజనేయులు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి రాకముందు యూత్ డిక్లరేషన్ పేరిట ఏడాదికి రెండు లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగులకు నెలకు రూ.4 వేల భృతి, విద్యార్థినులకు స్కూటీల పంపిణీ, టీఎస్‌పీఎస్సీ ప్రక్షాళన తదితర హామీలు ఇచ్చిందని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చి 30 నెలలు గడిచినా వాటిలో ఒక్క హామీని కూడా అమలు చేయలేదని విమర్శించారు. గత ప్రభుత్వంలో ప్రారంభమైన ఉద్యోగ నియామకాలను పూర్తి చేసి వాటినే తమ ఘనతగా ప్రచారం చేసుకోవడం ప్రజలను మభ్యపెట్టడమేనన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను సకాలంలో చెల్లించకుండా విద్యార్థులపై భారం మోపుతోందని, ఉద్యోగ పరీక్షల నిర్వహణలోనూ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. యూత్ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకే అదే వేదికపై యువ సంగ్రామ సదస్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా నుంచి నిరుద్యోగ యువత, మహిళలు భారీ సంఖ్యలో హాజరై సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యువ సంగ్రామ సదస్సు కోఆర్డినేటర్ నిఖిల్ రావు, కౌన్సిలర్లు శ్రీనివాస్ రెడ్డి, దూత మల్లేష్, చందు, కుర్వ మల్లేష్, సామ నరేందర్ రెడ్డి, పట్లోళ్ల హనుమంత్ రెడ్డి, గోనే కరుణాకర్ రెడ్డి, బ్యాగరీ నరసింహులు, రామా గౌడ్, వెంకటేష్, ఊరడి రాంప్రసాద్, చాకలి కృష్ణ, సోషల్ మీడియా ఇన్‌చార్జి రవికుమార్, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ముత్తూట్ ఫిన్‌కార్ప్ 'గ్రామోత్సవ్' ప్రారంభం..

**హైదరాబాద్ గ్రామీణ,** సెమీ అర్బన్ ప్రాంతాల ప్రజలకు ఆర్థిక సేవలను మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో ముత్తూట్ ఫిన్‌కార్ప్ లిమిటెడ్ 'గ్రామోత్సవ్' పేరుతో వినూత్న కమ్యూనిటీ ఎంగేజ్‌మెంట్ వేదికను ప్రారంభించింది. తొలి గ్రామోత్సవ్‌ను జూలై 17, 18 తేదీల్లో తెలంగాణలోని నిజామాబాద్ కంఠేశ్వర్‌లోని లక్ష్మీ కళ్యాణ మండపంలో నిర్వహించనున్నట్లు సంస్థ వెల్లడించింది. ఈ కార్యక్రమంలో ముత్తూట్ ఫిన్‌కార్ప్ అందిస్తున్న 24 రకాల ఆర్థిక ఉత్పత్తులు, సేవలను ఒకే వేదికపై అందుబాటులోకి తీసుకురానుంది. గోల్డ్ లోన్లు, వ్యక్తిగత రుణాలు, వ్యాపార రుణాలు, గృహ రుణాలు, వాహన రుణాలు, బీమా, పొదుపు పథకాలు తదితర సేవలపై సమాచారం, తక్షణ రుణ ఆమోదాలు, ఉచిత సిబిల్ స్కోర్ తనిఖీ, ఆర్థిక ప్రణాళిక, సంపద నిర్వహణపై నిపుణుల సలహాలు అందించనున్నారు. ఈ సందర్భంగా ముత్తూట్ ఫిన్‌కార్ప్ సీఈఓ షాజీ వర్గీస్ మాట్లాడుతూ, వినియోగదారులతో సంస్థకు ఉన్న విశ్వాస బంధాన్ని మరింత బలోపేతం చేయడమే గ్రామోత్సవ్ ప్రధాన ఉద్దేశమన్నారు. ఆర్థిక సేవలు కేవలం లావాదేవీలకే పరిమితం కాకుండా, ప్రజలకు సులభంగా అర్థమయ్యేలా, అందుబాటులో ఉండేలా చేయాలన్నదే తమ లక్ష్యమని చెప్పారు.

# రామంతాపూర్ శ్రీ చైతన్య టెక్నో స్కూల్ వేడుకల్లో పాల్గొన్న ఆకారపు అరుణ్ పటేల్



**ఉప్పల్,జూలై16(ప్రజా జ్యోతి):** శ్రీ చైతన్య టెక్నో స్కూల్ లో 2026-2027 విద్యాసంవత్సరానికి గాను "యానియువల్ ఇన్వెస్టిచర్ సెర్మనీ" ( అనువల్ ఇన్వెస్టిట్యూర్ సెరేమోనీ ) వేడుకలు పాఠశాల మైదానంలో అత్యంత వైభవంగా జరిగాయి. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ హాజరై విద్యార్థులను అభినందించారు. క్రమశిక్షణతో కూడిన విద్యార్థుల పరేడ్ అందరినీ ఆకట్టుకుంది. నూతనంగా ఎన్నికైన స్టూడెంట్ కౌన్సిల్ సభ్యులకు బాధ్యతా యుతమైన బాడ్జీలు, బహూకరించారు. "దృష్టిని నిజ రూపంలోకి మార్చడమే నాయకత్వం" అనే నినాదంతో, రేపటి తరం నాయకులుగా బాధ్యతలు స్వీకరించిన విద్యార్థులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ కీర్తి ఆర్ ఐ వెంకటేశ్వర్లు మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి యూత్ కాంగ్రెస్ సచిన్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# బీటెక్ ప్రవేశాల కౌన్సెలింగ్‌కు భారీ స్పందన



**హైదరాబాద్:** జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ, రాయిట్లింగెన్ యూనివర్సిటీ నాలెడ్జ్ ఫౌండేషన్ జర్మనీ సంయుక్తంగా 2026 విద్యా సంవత్సరానికి జూలై 15వ తేదీన నిర్వహించిన బీటెక్ ప్రవేశాల కౌన్సెలింగ్‌కు భారీ స్పందన వచ్చింది. తెలంగాణ రాష్ట్వ్యాప్తంగా నలుమూల నుంచి విద్యార్థులు ఈ కౌన్సెలింగ్ పాల్గొని.. జీటీఖఎ - జర్మనీ దీవఎష్ట్ర ప్రవేశాల కల నెరవేర్చుకున్నారు. కేవలం కొన్ని సీట్లు మాత్రం మిగిలి ఉన్నాయి. ఈ సీట్లలకు కూడా.. త్వరలోనే కౌన్సెలింగ్ నిర్వహించనున్నారు. ఈ కోర్సులో చేరిన విద్యార్థులు మొదటి మూడు సంవత్సరాలు జేఎన్‌టీయూహెచ్‌లో, అనంతరం రెండు సంవత్సరాలు జర్మనీలోని రాయిట్లింగెన్ యూనివర్సిటీలో చదువుతారు. జర్మనీలో ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలు అపారంగా ఉంటాయి. ఇంకెందుకు ఆలస్యం ఇప్పుడే.. మీ బంగారు భవిష్యత్ బాటకు 9044115999, 9044117999 నెంబర్లకు ఫోన్ చేసి.. మీకు కావాల్సిన సమాచారం తెలుసుకోని.. అడ్మిషన్ పొందండి.

# "సర్" ప్రక్రియ సాఫీగా సాగేలా సహాయ కేంద్రాలు పని చేయాలి

కాంగ్రెస్ శ్రేణులకు మందుముల పరమేశ్వర్ రెడ్డి పిలుపు



**ఉప్పల్,జులై16,(ప్రజాజ్యోతి)** సర్ ప్రక్రియ సాఫీగా వేగవంతం గా సాగేలా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పని చేయాలని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఉప్పల్ లోని మాల్ మైసమ్మ దేవాలయం వద్ద కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన సర్ సహాయ కేంద్రాన్ని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి గురువారం పరిశీలించారు. నిజమైన ఓటర్లకు సర్ ప్రక్రియతో ఎలాంటి నష్టం లేకుండా చూడాలని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి అన్నారు. బీఎల్ఓతో సమన్వయం చేసుకుంటూ ఓటర్లకు సేవలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# అయ్యప్ప కాలనీలో వీధిలైట్ల మరమ్మతులకు శ్రీకారం



**దూలపల్లి, జూలై 16 ప్రజా జ్యోతి:-** దూలపల్లి 289వ డివిజన్ పరిధిలోని అయ్యప్ప కాలనీలో పాడైన వీధిలైట్లను స్థానికుల విజ్ఞప్తి మేరకు 289వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు బైరి శివకుమార్ గౌడ్ మరమ్మత్తులు చేయిస్తున్నారు. కాలనీలో చాలా రోజులుగా పనిచేయని వీధిలైట్ల కారణంగా రాత్రి వేళల్లో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి మరమ్మత్తు పనులను ప్రారంభించేలా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా బైరి శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. వీధిలైట్లు పూర్తిస్థాయిలో పనిచేసేలా చర్యలు తీసుకుంటున్నామని, డివిజన్‌లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని చెప్పారు.
స్థానికులు స్పందిస్తూ, సమస్యను వెంటనే గుర్తించి మరమ్మత్తులు చేపట్టించిన బైరి శివకుమార్ గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌ను పరిశీలించిన బైరి ప్రశాంత్ గౌడ్



**కొంపల్లి , జూలై 16 ప్రజా జ్యోతి:-** ఓటరు జాబితా ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్ ) ప్రక్రియను మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బైరి ప్రశాంత్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి, బీఎల్ఓలు చేపడుతున్న ఓటరు నమోదు, మార్పులు, తొలగింపులు, సవరణల ప్రక్రియను పరిశీలించారు. అనంతరం బైరి ప్రశాంత్ గౌడ్ మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఇప్పటికే ఓటరు జాబితాలో ఉన్న వారు తమ వివరాలను ఒకసారి తప్పనిసరిగా పరిశీలించుకోవాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు పారదర్శకంగా విధులు నిర్వహించాలని కోరారు.
ఓటు హక్కు ప్రతి పౌరుని రాజ్యాంగబద్ధమైన హక్కు అని పేర్కొంటూ, ఎవరైనా అర్హుల పేర్లు జాబితాలో లేకపోతే వెంటనే బీఎల్ఓలను లేదా ఎన్నికల అధికారులను సంప్రదించి నమోదు చేసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీం, అంజి తదితరులు పాల్గొన్నారు

# ఫ్రెండ్స్ బ్యాడ్మింటన్ లీగ్--8వ ఎడిషన్ గ్రాండ్ ఫినాలే

విజేతలకు బహుమతుల ప్రదానం చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్,జూలై16,(ప్రజాజ్యోతి)** ఉప్పల్‌లో నిర్వహించిన ఫ్రెండ్స్ బ్యాడ్మింటన్ లీగ్ ( ఎఫ్ బి ఎల్ ) 8వ ఎడిషన్ గ్రాండ్ ఫినాలే పోటీలు ఉత్సాహభరితంగా ముగిశాయి. ఈ సందర్భంగా నిర్వహించిన బహుమతుల ప్రదానోత్సవంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలు, రన్నరప్ క్రీడాకారులకు ట్రోఫీలు, బహుమతులు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, యువత క్రీడల్లో చురుకుగా పాల్గొనడం శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో దోహదపడు తుందని అన్నారు. ఇలాంటి క్రీడా పోటీలు యువతలో క్రమశిక్షణ, స్నేహభావం, పోటీతత్వాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి క్రీడా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు గంధం నాగేశ్వర్ రావు, నిర్వాహకులు సాజన్ ఖాన్, మహేందర్ రెడ్డి, క్రీడాకారులు, క్రీడాభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# లింకు రోడ్లు గాలికి వదిలేసి ఏకపక్ష రాజకీయం చేస్తున్నారు

శిథిల వ్యవస్థలో ఉన్న రోడ్లపై అవస్థలు పడుతున్న ప్రజలు

రేషన్ బియ్యం అందక ఇబ్బంది పడుతున్న జూలపల్లి గ్రామస్తులు

పార్టీలు చూడకుండా గ్రామాలకు నిధులు కేటాయించాలని డిమాండ్

ఓబీసీ మాజీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి

**తలకొండపల్లి జూలై 15 (ప్రజాజ్యోతి)** తలకొండపల్లి మండలంలో లింకు రోడ్ల అభివృద్ధిని నిర్లక్ష్యం చేస్తున్నారని,ఇతర పార్టీల సర్పంచులు కాంగ్రెస్‌లోకి మారితేనే నిధులు ఇస్తామనడం సరికాదని జాతీయ ఓబీసీ కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి మండిపడ్డారు.గురువారం తలకొండపల్లి మండల కేంద్రంలోని వివిధ గ్రామాలలో పర్యటించిన ఆయన నరేంద్ర మోడీ ఆశయ సాధనలో భాగంగా ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు.అనంతరం విలేకరులతో మాట్లాడుతూ కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.

**కేంద్ర నిధులకే క్రెడిట్ తీసుకుంటున్నారు**

తలకొండపల్లి మండల గ్రామాల అభివృద్ధి పూర్తిగా కేంద్ర ప్రభుత్వ నిధులతోనే జరుగుతోందని ఆచారి స్పష్టం చేశారు. 14,15వ ఆర్థిక సంఘం నిధులు,ఉపాధి హామీ పథకం నిధులతోనే పంచాయతీలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు.కేంద్రం ఇచ్చే నిధులను రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్నట్లు అబద్ధాలు చెప్పడం మానుకోవాలని,నిధులను ఎమ్మెల్యే తన ఇష్టానుసారంగా సొంత వ్యక్తులకు కేటాయించడం సరైన పద్ధతి కాదని విమర్శించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్లి బీజేపీ మంత్రుల నుంచి నిధులు తెస్తున్నారు.అయినా బీజేపీ కేంద్ర మంత్రులు ఎప్పుడూ పార్టీ మారితేనే నిధులు ఇస్తామని అనడం లేదు" అని ఆయన అన్నారు.

**శిథిల వ్యవస్థలో ఉన్న రోడ్లపై ప్రజల అవస్థలు**

మండలంలోని రాంపూర్,గట్టుఇప్పలపల్లి,మెదక్‌పల్లి,చంద్రధన,జూలపల్లి గ్రామాల బీటీ రోడ్లు ఏళ్ల తరబడి శిథిలావస్థలో ఉన్నాయని,రోడ్డుపై ప్రయాణికులు ప్రమాదాల బారిన పడుతున్నారని తెలిపారు.అలాగే కడ్తాల్ నుండి తలకొండపల్లి దొంగ రోడ్డు వరకు ఫారెస్ట్‌లో ఉన్న రోడ్డును అభివృద్ధి చేయకపోవడం ఎమ్మెల్యే నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు.ఎమ్మెల్యే వైఖరిని నిరసిస్తూ జూలపల్లి సర్పంచ్ కడారి శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో జూలపల్లి నుండి తలకొండపల్లి వరకు పాదయాత్ర చేసి తలకొండపల్లి తాసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

**జూలపల్లిలో రేషన్ సంక్షోభం.. ఇబ్బంది పడుతున్న ప్రజలు**

జూలపల్లి గ్రామంలో రేషన్ దుకాణంలో బహిరంగంగా బియ్యం అమ్ముతున్న డీలర్‌ను గ్రామస్తులు పోలీసులకు పట్టించారని,ఆ



కేసు కొనసాగుతుండగా కొత్త డీలర్‌ను నియమించకపోవడంతో ఈ నెల ప్రజలకు రేషన్ బియ్యం రావడం లేదని సర్పంచ్ కడారి శేఖర్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు.రెండు రోజుల్లో బియ్యం రాకపోతే మండల తహసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఆయన తెలిపారు.అభివృద్ధిపై దృష్టి పెట్టకుండా ఇతర పార్టీల నాయకులను పార్టీలోకి రమ్మని ఒత్తిడి చేయడం సమంజసం కాదని,నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి పెట్టాలని ఎమ్మెల్యేను తల్లోజు ఆచారి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తలకొండపల్లి మండల బిజెపి అధ్యక్షులు రవి గౌడ్,బిజెపి జిల్లా కార్యదర్శి శానమోని పాండు ప్రసాద్,బీజేవైఎం రాష్ట్ర నాయకులు నీలకంఠం పాండు,జూలపల్లి సర్పంచ్ శేఖర్ యాదవ్,కల్వకుర్తి బీజేవైఎం అసెంబ్లీ ఇన్చార్జ్ పద్మ అనిల్,రాంపూర్ గ్రామ బిజెపి అధ్యక్షులు కటికేల జంగయ్య యాదవ్,తలకొండపల్లి మాజీ ఎంపీటీసీ హేమరాజు,యువ నాయకులు తదితరులు ఉన్నారు.

# యాదగిరిని రోడ్డు ప్రమాదం కబళించడం బాధాకరం

మండల బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి పాశ్చ భాష

మృతుని కుటుంబానికి బిఆర్ఎస్ శ్రేణుల ఆర్థిక సాయం

**యాచారం, జులై 16 (ప్రజాజ్యోతి):** మేడిపల్లి నక్కర్తకు చెందిన సురిగి యాదగిరి దురదృష్టవశాత్తు రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ ఇటీవల మృతి చెందారు. మృతుని కుటుంబానికి గ్రామ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు అండగా నిలిచారు. మృతుని కుటుంబ సభ్యుల్ని మండల బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి పాశ్చ భాషా, గ్రామ శాఖ అధ్యక్షులు జాల నాగరాజు ఆధ్వర్యంలో మృతుని కుటుంబ సభ్యుల్ని బిఆర్ఎస్ శ్రేణులు సందర్శించి ఓదార్చారు. అనంతరం కుటుంబానికి అండగా ఉండేలా రూ. 40 వేల ఆర్థిక సాయం కుటుంబీకులకు అందజేశారు. యాదగిరిని రోడ్డు ప్రమాదం కబళించడం బాధాకరమని భాష చెప్పారు. పెద్దదిక్కుగా ఉండాల్సిన కుటుంబ యజమాని మృతి కుటుంబానికి తీరని వేదన అని చెప్పారు.



మృతుని కుటుంబానికి భవిష్యత్తులో అండగా ఉంటూ ఆదుకుంటామని అన్నారు. కుటుంబీకులకు భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని కోరారు. మాజీ సర్పంచ్ బోడ కృష్ణ, మాజీ ఉపసర్పంచ్ సత్యమ్మ కృష్ణ, బిఆర్ఎస్వి మండల అధ్యక్షుడు బన్నె శ్రీశైలం తదితరులు ఉన్నారు.

# సొంత జిల్లా ప్రజలపై సీఎం రేవంత్ రెడ్డికి ఎందుకు అంత కక్ష

తన ఒక్క ఓటు ఓటు వేసిన ప్రజలకు అన్యాయం జరిగితే ఊరుకునేది లేదు

సిద్ధాపూర్ డంపింగ్ యార్డు వ్యతిరేక ఉద్యమానికి బీజేపీ అండగా ఉంటుంది

మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ

యార్డు నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలి

స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ బాధ్యత వహించాలి నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి





**కొత్తూర్ జులై 16 (ప్రజా జ్యోతి)** సిద్ధాపూర్ సొంత జిల్లా ప్రజల నెత్తిన డంపింగ్ యార్డ్ పెట్టాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని మహబూబ్నగర్ ఎంపీ డీకే అరుణ విమర్శించారు.తనకు ఓటు వేసి గెలిపించిన ప్రజలకు అన్యాయం జరిగితే తాను ఊరుకోనని ఆమె తేల్చి చెప్పారు.సిద్ధాపూర్‌లో ప్రతిపాదిత డంపింగ్ యార్డు ఏర్పాటును వ్యతిరేకిస్తూ గత కొన్ని రోజులుగా కొనసాగుతున్న ప్రజా ఉద్యమానికి మద్దతు తెలుపుతూ మహబూబ్‌నగర్ ఎంపీ శ్రీమతి డీకే అరుణ సిద్ధాపూర్ గ్రామాన్ని సందర్శించారు.బీజేపీ షాద్‌నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి అందె బాబయ్య సమన్వయంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి,మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, ఎల్‌హెచ్‌పీఎస్ జేఏసీ నాయకులు రాష్ట్ర ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు రాంబల్ నాయక్,మిట్టు నాయక్,కాంగ్రెస్ జేఏసీ నాయకులు ప్రభాకర్,శేఖర్ రెడ్డి,బీఆర్ఎస్ వ్యతిరేక కమిటీ అధ్యక్షుడు సత్యనారాయణ, బాలయ్య, శ్రీనివాస్ రెడ్డి, గ్రామ సర్పంచ్‌లు,వార్డు సభ్యులు, రైతులు,మహిళలు, యువకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ..ఏం పాపం చేశారని పాలమూరు జిల్లా సిద్ధాపూర్ ప్రజలకు ఈ శిక్ష విధిస్తున్నారు." అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. ప్రజల అభిప్రాయాలను పూర్తిగా విస్మరించి డంపింగ్ యార్డు ఏర్పాటు చేయడం సమంజసం కాదన్నారు. సిద్ధాపూర్ ప్రజల న్యాయమైన ఉద్యమానికి భారతీయ జనతా పార్టీ సంపూర్ణ మద్దతుగా నిలుస్తుందని హామీ ఇచ్చారు.

రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఈ నిర్ణయాన్ని పునఃపరిశీలించి రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల తరఫున రాష్ట్ర ప్రభుత్వానికి అధికారికంగా లేఖ రాస్తానని, అవసరమైతే కేంద్ర ప్రభుత్వ దృష్టికి కూడా ఈ అంశాన్ని తీసుకెళ్లి అందుబాటులో ఉన్న అన్ని మార్గాలను పరిశీలిస్తానని తెలిపారు. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఉద్యమం విజయం సాధించే వరకు తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ..డంపింగ్ యార్డు ఏర్పాటు నిర్ణయం పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని అంశమని, అందువల్ల రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ బాధ్యత వహించి ప్రభుత్వం చేత ఈ నిర్ణయాన్ని రద్దు చేయించాలని కోరారు.షాద్‌నగర్ ప్రాంతం ఇప్పటికే పరిశ్రమల కారణంగా కాలుష్య సమస్యలను ఎదుర్కొంటోందని, ఇలాంటి పరిస్థితుల్లో పచ్చని వ్యవసాయ భూములు, జనావాసాల మధ్య డంపింగ్ యార్డును ఏర్పాటు చేయడం ప్రజల ఆరోగ్యం, పర్యావరణం, భవిష్యత్ తరాలకు తీవ్ర నష్టం కలిగిస్తుందని అన్నారు. ఈ ఉద్యమం కేవలం సిద్ధాపూర్ గ్రామానిదే కాకుండా మొత్తం ప్రాంత ప్రజల భవిష్యత్తుకు సంబంధించిన అంశమని పేర్కొన్నారు.రాజకీయాలకు అతీతంగా ప్రజలందరూ ఐక్యంగా ఉద్యమాన్ని కొనసాగించాలని, భారతీయ జనతా పార్టీ పూర్తి మద్దతు అందిస్తుందని తెలిపారు.

ఈ సందర్భంగా వివిధ జేఏసీ నాయకులు మాట్లాడుతూ.. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా డంపింగ్ యార్డు నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఉద్యమాన్ని విజయవంతం చేసేందుకు ఎంపీ డీకే అరుణ చొరవ తీసుకుని రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని జేఏసీ తరఫున విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు అశోక్ గౌడ్, నరసింహ గౌడ్,శ్రీనివాస్,రాట అశోక్,వంశీకృష్ణ,రవి నాయక్, మోహన్ సింగ్,మహేందర్ రెడ్డి, మంగలి రమేష్,హరికృష్ణ,శ్రీధర్ చారి,ప్రతాప్ రెడ్డి జైపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.ఈ ధర్నాలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, రైతులు,యువకులు, మహిళలు,ఎస్టీ తండాలకు చెందిన మహిళలు పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా పాల్గొని డంపింగ్ యార్డు ఏర్పాటును తీవ్రంగా వ్యతిరేకించారు.రాజకీయాలకు అతీతంగా ప్రజలంతా ఏకమై ఈ ఉద్యమాన్ని విజయవంతం చేయాలని సంకల్పం వ్యక్తం చేశారు.

# కుమార్తె పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు షూష్ పంపిణీ చేసిన కౌన్సిలర్

**శామీర్ పేట్, జూలై 16,(ప్రజాజ్యోతి)** మూడు చింతలపల్లి మున్సిపాలిటీ 12వ వార్డు కౌన్సిలర్ మ్యాడబోయిన మౌనిక శివవీరప్రసాద్ కుమార్తె మానసి పుట్టినరోజు సందర్భంగా సమాజ సేవలో తరించారు. తమ సొంత ఖర్చులతో పొన్నాల్ మండల పరిషత్ , జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న సుమారు 160 మంది విద్యార్థులకు గురువారం ఉచితంగా షూస్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి మూడుచింతలపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటగోపాల్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు షూస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ...... పుట్టినరోజు వేడుకలను ఆడంబరాలకు పోకుండా, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉపయోగపడేలా ఇలాంటి ప్రయోజనకరమైన సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ అధికారి దేవేందర్ రావు, 11వ వార్డు కౌన్సిలర్ కె.రాజు, ప్రాథమిక,జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పాఠశాల చైర్మన్ అజయ్ లక్ష్మి, నాయకులు రమేష్, రత్నం, భూపాల్, పాపయ్య, మల్లేష్, బాలు, అనిల్, కృష్ణ, హరీష్ తదితరులు పాల్గొన్నారు.



# కొందరికే పుట్టిన గడ్డకు సేవ చేసే అదృష్టం

సేవ్ ది గర్ల్ చైల్డ్ ఆధ్వర్యంలో నిర్వహణ



**హైదరాబాద్** సమాజంలో ఉన్నతమైన ఆలోచనలు పుట్టిన గడ్డకు సేవ చేసే గుణం కొందరికే సాధ్యమని సేవ్ ది గర్ల్ చైల్డ్ సభ్యులు రాజేంద్ర, నవాబ్ సుదర్శన్ గౌడ్ అన్నారు. గురువారం చంచల్ గూడ జైలు సూపరింటెంటెంట్ శివకుమార్ గౌడ్ ఆధ్వర్యంలో పనిచేస్తున్న సేవ్ ది గర్ల్ చైల్డ్ బృందం పిట్లం బాలికల పాఠశాలను సందర్శించారు. శివకుమార్ గౌడ్ స్వంత గ్రామమైనా పిట్లం బాలికల పాఠశాలను దత్తత తీసుకొని పాఠశాలను అనేక రకాలుగా అభివృద్ధి చేస్తున్నారు. అందులో భాగంగా గురువారం బాలికలకు సానిటరీ ప్యాడ్స్, శానిటరీ ప్యాడ్స్ ఇన్సీనారేటల్ మిషన్ అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పుట్టిన గడ్డకు సేవ చేసే అదృష్టం కొంతమందికే ఉంటుందని అందులో చంచల్ గూడ జైలు ఎస్పీ శివకుమార్ గౌడ్ ముందు వరుసలో ఉంటారని తెలిపారు. అలాంటి వారిని విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకొని గొప్పగా ఎదగాలన్నారు. త్వరలో పాఠశాలకు కంప్యూటర్ అందజేసి, కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మండలంలోని పదవ తరగతి టాపర్లుగా నిలిచిన బాలికలకు స్కాలర్ షిప్ సంస్థ నుంచి ఉవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు స్వప్న, గీతా రెడ్డి, ప్రదీప్ రెడ్డి, వంశీకృష్ణ, బాలరాజు, రంజిత్, సాయి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బైర్నెనీ రమణారావు, ఉపాధ్యాయులు హనుమా గౌడ్, రాజు, టీచర్లు జరీనా, సంధ్యారాణి, ప్రియాంక, స్నేహ, అనిత పాల్గొన్నారు.

# అల్వాల్ మల్కాజ్‌గిరి అభివృద్ధిపై జలమండలి ఎండీతో ఎమ్మెల్యే మర్రి భేటీ

**అల్వాల్ జూలై 16 (ప్రజా జ్యోతి)** అల్వాల్ మల్కాజ్‌గిరి నియోజకవర్గ అభివృద్ధి పనులను వేగవంతం చేయడం, తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించడం, జలమండలి ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సంక్షేమం వంటి కీలక అంశాలపై మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి గురువారం ఖైరతాబాద్‌లోని హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు (హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ) ప్రధాన కార్యాలయంలో మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి, ఐఏఎస్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పలు వినతిపత్రాలు సమర్పించారు.



ఈ సందర్భంగా జలమండలిలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు "సమాన పనికి సమాన వేతనం" సూత్రాన్ని అమలు చేయాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ఒకే విధమైన పనులు, ఒకే బాధ్యతలు నిర్వర్తిస్తున్నప్పటికీ వేర్వేరు కేటగిరీల పేర్లతో అసమాన వేతనాలు చెల్లించడం సరికాదని పేర్కొంటూ, స్కిల్డ్, అన్‌స్కిల్డ్ ఉద్యోగులకు న్యాయమైన వేతనాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. విధి నిర్వహణలో మరణించిన ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోకుండా మానవతా దృక్పథంతో వారి కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాలు కల్పించాలని కూడా వినతిపత్రంలో కోరారు. అదేవిధంగా మల్కాజ్‌గిరి నియోజకవర్గంలోని కౌకూర్ రాజీవ్ గృహకల్ప ప్రాంతంలో నెలకొన్న తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు వాటర్ ట్రయల్ రన్ నిర్వహించి ప్రజలకు నిరంతర తాగునీటి సరఫరా అందించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మచ్చ బొల్లారం పరిధిలోని ఏడు కాలనీల భూగర్భ డ్రైనేజీ ట్రంక్ మెయిన్ నిర్మాణానికి రూ.4 కోట్ల నిధులు మంజూరు చేసి, టెండర్ ప్రక్రియ పూర్తి చేసి త్వరలో పనులు ప్రారంభించేందుకు సహకరించిన జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డికి ఎమ్మెల్యే ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. వర్షాకాలంలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ప్రాంతాల్లో బోర్‌వెల్‌లకు మరమ్మతులు చేపట్టాలని, అలాగే మల్కాజ్‌గిరి నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి పైప్‌లైన్‌ల ఏర్పాటు, విస్తరణకు సంబంధించిన ప్రతిపాదనలను కూడా జలమండలి ఎండీకి ఎమ్మెల్యే సమర్పించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు జేపీసీ వెంకన్న, నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు. అధికారులు సమస్యలను సానుకూలంగా పరిశీలించి అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కోరారు.

# ఒక ఇంటి నెంబర్‌పై 79 ఓట్లు నమోదు

బాకారం జాగీర్ ఓటర్ల జాబితాలో అవకతవకలు వెలుగులోకి

స్థల పరిశీలన చేసి నకిలీ ఓట్లు తొలగించాలని సర్పంచ్ వెంకటేష్ గౌడ్ డిమాండ్



**మొయినాబాద్: జూలై 16 ( ప్రజా జ్యోతి)** బాకారం జాగీర్ గ్రామ పంచాయతీ పరిధిలో ఓటర్ల జాబితాలో భారీ అవకతవకలు బయటపడినట్లు స్థానిక ప్రజాప్రతినిధులు ఆరోపించారు. గ్రామంలోని ఇంటి నెంబర్ 5-1పై ఏకంగా 79 మంది ఓటర్లు నమోదవడం స్థానికంగా తీవ్ర చర్చకు దారితీసింది. సర్పంచ్ వెంకటేష్ గౌడ్, వార్డు సభ్యులు ఈ అంశాన్ని గుర్తించి సంబంధిత ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేశారు.

స్థానికుల వివరాల ప్రకారం ఆ ఇంటిలో నివసించే వారి సంఖ్యకు, నమోదైన ఓటర్ల సంఖ్యకు ఎలాంటి పొంతన లేదని పేర్కొన్నారు. అంతేకాకుండా కొందరు ఓటర్లు ప్రస్తుతం యెన్కెపల్లి శివారు ప్రాంతంలో నివసిస్తున్నప్పటికీ, వారి ఓటు హక్కు మాత్రం బాకారం జాగీర్ పరిధిలోనే కొనసాగుతున్నట్లు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో బూత్ లెవల్ అధికారులు (బి ఎల్ ఓ లు) వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టి, నకిలీ ఓట్లు, డూప్లికేట్ నమోదు, అర్హత లేని పేర్లను తొలగించి పారదర్శకమైన ఓటర్ల జాబితాను రూపొందించాలని సర్పంచ్ వెంకటేష్ గౌడ్ డిమాండ్ చేశారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజలకు విశ్వాసం పెరగాలంటే ఇలాంటి అవకతవకలను వెంటనే సరిదిద్దాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఓటర్ల జాబితా పూర్తిగా పరిశీలించి వాస్తవాలను నిర్ధారించాలని, అర్హులకే ఓటు హక్కు ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు భంగం కలిగించే ఇలాంటి ఘటనలపై ఎన్నికల యంత్రాంగం తక్షణమే స్పందించాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com

# అంతర్‌రాష్ట్ర ఆపరేషన్ సక్సెస్.. అల్వాల్ పోలీసులకు సీపీ ప్రశంసలు

**అల్వాల్, జూలై 16 ప్రజా జ్యోతి**అంతర్‌రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన ప్రత్యేక ఆపరేషన్ ద్వారా దోపిడీ కేసును విజయవంతంగా ఛేదించి నిందితులను అరెస్టు చేసిన అల్వాల్ పోలీస్ స్టేషన్ క్రైమ్ టీమ్‌కు మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి, ఐపీఎస్ రివార్డులు ప్రదానం చేశారు. 2026 జూలై 15న జరిగిన కార్యక్రమంలో, క్రైమ్ నెం. 559/2026లో భారతీయ న్యాయ సంహిత సెక్షన్లు 204, 142(2), 310, 308తో పాటు ఆర్మ్స్ యాక్ట్ సెక్షన్ 25(1)(బి)(ఏ) కింద నమోదైన దోపిడీ కేసును అంతర్‌రాష్ట్ర ఆపరేషన్ ద్వారా సమర్థవంతంగా ఛేదించి నిందితులను అరెస్టు చేసినందుకు ఈ ప్రశంసలు లభించాయి. రివార్డులు అందుకున్న వారిలో డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ కె. వీరబాబు, సబ్ ఇన్‌స్పెక్టర్ కె. చంద్రశేఖర్, హెడ్ కానిస్టేబుల్ ఎం. జీవన్ కుమార్, పోలీస్ కానిస్టేబుల్ రామకాంత్, పోలీస్ కానిస్టేబుల్ గౌస్ పాషా ఉన్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ బి. సుమతి, ఐపీఎస్, నిందితుల అరెస్టులో ప్రతిభ కనబరిచిన అల్వాల్



పోలీస్ క్రైమ్ టీమ్‌ను అభినందిస్తూ, ఇదే సేవా స్ఫూర్తితో ప్రజల భద్రత కోసం మరింత కృషి చేయాలని సూచించారు. ఈ విషయాన్ని అల్వాల్ పోలీస్ స్టేషన్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# పుట్టుకతో వచ్చిన హైపోస్పాడియాస్ లోపానికి విజయవంతమైన శస్త్రచికిత్స

## మెడినోవా సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి వైద్యుల నమస్కారం

**మేడ్చల్, జూలై 16 (ప్రజాజ్యోతి):** పుట్టుకతోనే హైపోస్పాడియాస్ (మూత్రనాళం సహజ స్థానంలో లేకపోవడం) సమస్యతో బాధపడుతున్న రెండేళ్ల చిన్నారికి మేడ్చల్‌లోని మెడినోవా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో వైద్యులు అరుదైన శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించారు. కన్సల్టెంట్ యూరాలజిస్ట్ డా. నితేష్ బత్తుల నేతృత్వంలో అత్యాధునిక ౧ఖూ యూరేథ్రోప్లాస్టీ శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేసి చిన్నారికి కొత్త జీవితాన్ని ప్రసాదించారు. చిన్నారిలో పుట్టుకతోనే మూత్రనాళం కొన భాగంలో కాకుండా కింది భాగంలో ఉండటంతో మూత్ర విసర్జనలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. చిన్నారి తల్లిదండ్రులు మెడినోవా ఆసుపత్రిని సంప్రదించగా, పూర్తి వైద్య పరీక్షలు నిర్వహించిన డా. నితేష్ బత్తుల హైపోస్పాడియాస్ సమస్యగా నిర్ధారించారు. ఈ లోపాన్ని సకాలంలో సరిచేయకపోతే భవిష్యత్తులో మూత్ర విసర్జన, లైంగిక ఆరోగ్యం, సంతానోత్పత్తిపై ప్రభావం పడే అవకాశం ఉందని వైద్యులు తెలిపారు. దీంతో వెంటనే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో క్లిష్టమైన శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించారు. అనంతరం కొద్ది రోజుల పాటు చిన్నారిని వైద్యుల పర్యవేక్షణలో ఉంచి చికిత్స అందించగా ఆరోగ్యం పూర్తిగా మెరుగుపడటంతో డిశ్చార్జ్ చేశారు. ప్రస్తుతం చిన్నారి ఆరోగ్యంగా ఉన్నట్లు వైద్యులు వెల్లడించారు. ఈ సందర్భంగా డా. నితేష్ బత్తుల మాట్లాడుతూ, హైపోస్పాడియాస్ అనేది పుట్టుకతో వచ్చే సమస్య అయినప్పటికీ చిన్న వయస్సులోనే శస్త్రచికిత్స చేయించడం ద్వారా పిల్లలు పూర్తిగా సాధారణ జీవితాన్ని గడపవచ్చన్నారు. పిల్లల్లో మూత్ర విసర్జనలో ఏవైనా అసాధారణ లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే యూరాలజీ నిపుణులను సంప్రదించాలని తల్లిదండ్రులకు సూచించారు.

మెడినోవా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అత్యాధునిక వైద్య పరికరాలు, అనుభవజ్ఞులైన వైద్య నిపుణులు, ఆధునిక



ఆపరేషన్ థియేటర్లతో క్లిష్టమైన యూరాలజీ శస్త్రచికిత్సలను విజయవంతంగా నిర్వహిస్తూ మేడ్చల్, పరిసర ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందిస్తోందని ఆసుపత్రి యాజమాన్యం తెలిపింది.

# మేడ్చల్‌లో ఘనంగా ప్రారంభమైన రామ్ రాజ్ కాటన్ షాపింగ్ మాల్

## ప్రారంభోత్సవంలో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్

**మేడ్చల్, జూలై 16 (ప్రజాజ్యోతి):** మేడ్చల్ పట్టణంలో ప్రముఖ వస్త్ర విక్రయ కేంద్రం రామ్ రాజ్ కాటన్ షాపింగ్ మాల్ ఘనంగా ప్రారంభమైంది. మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దుర్గం శివశంకర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ షాపింగ్ మాల్‌ను మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి, నక్క ప్రభాకర్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ, మేడ్చల్ పట్టణంలో నాణ్యమైన వస్త్రాలను అందుబాటు ధరల్లో



ప్రజలకు అందించాలనే లక్ష్యంతో ప్రారంభమైన రామ్ రాజ్ కాటన్ షాపింగ్ మాల్ విజయవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వ్యాపార రంగంలో మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. దుర్గం శివశంకర్ ముదిరాజ్ మాట్లాడుతూ, వినియోగదారులకు ఉత్తమ నాణ్యతతో కూడిన వస్త్రాలను ఒకే చోట అందించాలనే ఉద్దేశంతో ఈ షోరూమ్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా విభిన్న రకాల దుస్తులను అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.

**రామ్ రాజ్ కాటన్ షాపింగ్ మాల్ ప్రత్యేకతలు**

రామ్ రాజ్ కాటన్ దేశవ్యాప్తంగా నాణ్యమైన కాటన్ వస్త్రాలకు ప్రసిద్ధి చెందిన బ్రాండ్. ఈ షోరూమ్‌లో పురుషుల కోసం స్వచ్ఛమైన కాటన్ ధోతీలు, షర్టు, కుర్తాలు, ప్యాంట్ ఫ్యాబ్రిక్స్, సంప్రదాయ దుస్తులు, వేడుకలకు అనువైన ప్రత్యేక కలెక్షన్లు, అలాగే వివిధ వయస్సుల వారికి అనుగుణమైన వస్త్రాలు అందుబాటులో ఉన్నాయి. నాణ్యత, సరసమైన ధరలు, విభిన్న డిజైన్లు, విశాలమైన షాపింగ్ వాతావరణం, వినియోగదారులకు మెరుగైన సేవలు ఈ షోరూమ్ ప్రత్యేక ఆకర్షణలుగా నిలుస్తున్నాయి. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, వ్యాపారవేత్తలు, పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రముఖులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని నిర్వాహకులకు అభినందనలు తెలిపారు.

# రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం ఆయాలకు ప్రమోషన్

- అంగన్వాడి టీచర్‌గా పదోన్నతి పొందిన ఆయాలు
- తలకొండపల్లి మండలం నుండి ఇద్దరు ఆయాలకు ప్రమోషన్

**లకొండపల్లి,జూలై 15 (ప్రజాజ్యోతి)** తెలంగాణలోని అంగన్వాడీ కేంద్రాల్లో పనిచేస్తున్న ఆయాలకు రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది.దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ప్రమోషన్ల అంశంపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇటీవల కీలక నిర్ణయం తీసుకుంది.ఇప్పటివరకు అంగన్వాడి టీచర్ పోస్టుకు ఇంటర్ విద్యార్హత తప్పనిసరి ఉండగా,ఇప్పుడు ఆ నిబంధనను సడలిస్తూ 10వ తరగతి ఉంటే చాలునని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ఈ మేరకు రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలోని చుక్కాపూర్,చంద్రధన గ్రామాల్లోని అంగన్వాడి కేంద్రాలలో పనిచేస్తున్న ఆయాలు గత 2022 ఆగస్టు 1వ తేదీకి ముందు ఆయాలుగా నియమితులైన చుక్క పూర్ గ్రామానికి చెందిన వంగూరు స్వప్న,చంద్రధన గ్రామానికి చెందిన మైసగల్ల సరితలు అంగన్వాడి టీచర్‌గా పదోన్నతి పొందారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వారు రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ కిరణ్మయి చేతుల మీదుగా నియామక పత్రాలను అందుకున్నారు

**ఆయాల హర్షం** ప్రభుత్వ నిర్ణయంపై అంగన్వాడీ ఆయాలు చుక్కాపూర్ వంగూరు స్వప్న,చంద్రధన గ్రామానికి చెందిన మైసగల్ల సరితలు గురువారం హర్షం వ్యక్తం చేశారు.ఇన్ని సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న డిమాండ్ నెరవేరిందని,ఇంటర్ లేని కారణంగా చాలా మంది ప్రమోషన్‌కు నోచుకోలేదని ఇప్పుడు 10వ తరగతితో అవకాశం రావడం సంతోషంగా ఉందఅని వారు అన్నారు.అంగన్వాడీ వ్యవస్థను బలోపేతం చేసేందుకు,అనుభవజ్ఞులైన సిబ్బందికి ప్రోత్సాహం అందించేందుకే ఈ నిర్ణయం తీసుకోవడం పట్ల రేవంత్ సర్కార్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిడబ్ల్యుఓ శాంతి శ్రీ,ఆమనగల్ సిడిపిఓ శాంతిరేఖ,షాద్నగర్ సిడిపిఓ ఉదయ,హయత్ నగర్ సిడిపిఓ రేణుక తదితరులున్నారు.



# అల్వాల్ జగన్నాథ్ రథయాత్రలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి దంపతులు



**అల్వాల్ జూలై 16 ప్రజా జ్యోతి** అల్వాల్‌లోని సుమారు 400 సంవత్సరాల చారిత్రక ప్రాశస్త్యం కలిగిన శ్రీ జగదీప్ మందిర్‌లో నిర్వహించిన శ్రీ జగన్నాథ్ రథయాత్ర మహోత్సవం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. ఈ మహోత్సవంలో మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తన సతీమణి మర్రి మమతా రెడ్డితో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులు శ్రీ జగన్నాథ స్వామి వారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీర్వాదాలు పొందారు. అనంతరం సేవా భావానికి ప్రతీకగా ఆలయ ప్రాంగణాన్ని చీపురుతో స్వయంగా శుభ్రపరిచి భక్తులకు ఆదర్శంగా నిలిచారు. అనంతరం పల్లకి సేవలో పాల్గొని శ్రీ జగన్నాథ స్వామి వారిని రథం వరకు తీసుకువచ్చి, వైదిక మంత్రోచ్చారణల మధ్య రథయాత్రను ఘనంగా ప్రారంభించారు.

# యువకుడిపై దాడి కేసు నమోదు



**మేడ్చల్, జూలై 16 (ప్రజాజ్యోతి)** ఓ యువకుడిపై పదిమందికి పైగా యువకులు దాడి చేసే తీవ్రంగా గాయపరిచినట్లు తెలుస్తోంది. ఈ ఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జయదర్శిని వెంచర్లో బుధవారం చోటుచేసుకుంది. కొంపల్లి ప్రాంతానికి చెందిన కృష్ణారెడ్డి అనే యువకుడిపై కొందరు యువకులు కావాలని గొడవపడి, దాడికి దిగినట్లు బాధితుడి తరఫు వారు చెబుతున్నారు. గాయపడిన వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. బాధితుడు కృష్ణారెడ్డి సోదరుడు నిఖిలేశ్వర్ రెడ్డి ఫిర్యాదు మేరకు మేడ్చల్ పోలీసులు ఏ 1 సోనూ అనే వ్యక్తిపై 118(1),324(4),తీ/ష 3(5) దీచీూ, క్రైమ్ నం: 697/2026 ప్రకారం కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. యువకుడిపై ఎంతమంది దాడి చేశారు ఎందుకు దాడి చేశారు అని వివరాలు తెలియాల్సి ఉంది.

# ఎల్‌నినో ప్రభావం.. తేమ ఒత్తిడికి గురవుతున్న పంటలు

ఒత్తిడిని అధిగమించేలా ఎరువుల్ని పిచికారి చేయాలి

మండల వ్యవసాయ అధికారి రవినాథ్



**యాచారం, జులై 16 (ప్రజాజ్యోతి):** మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఎంఏఓ మండలంలోని రైతులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మండల కేంద్రంలో మాట్లాడారు. ఎల్‌నినో వాతావరణ ప్రభావ పరిస్థితులతో పంటలు తీవ్రమైన తేమ ఒత్తిడికి గురి కావడంతో అధికంగా పత్తి, జొన్న, వరి, కూరగాయల సాగులో అవసరమైన ఎరువుల్ని పిచికారి చేయాలని చెప్పారు. ఈ పరిస్థితుల్లో మొక్కలు భూమి నుండి నీరు పోషకాలను గ్రహించే సామర్థ్యం తగ్గుతుందని చెప్పారు. ఈ సమస్యను అధిగమించడానికి ఎరువులు పిచికారి చేయడం అవసరమన్నారు. యూరియా, పొటాషియం నైట్రేట్, నానో యూరియా, నానో డిఏపి అవసరమైన మోతాదులో నీటిలో కలిపి మొక్కల ఆకులపై పిచికారి చేయాలన్నారు. దీంతో మొక్కలు త్వరగా పోషకాలను గ్రహిస్తాయని సూచించారు. వ్యవసాయ శాఖ సూచనలు పాటించి రైతులు తమ పంటలను సంరక్షించుకోవాలని సూచించారు.

# గోపాల్ నగర్‌లో ప్రత్యేక ఓటరు సవరణ శిబిరం.. రాజ్ జితేందర్ నాథ్ పర్యవేక్షణ



**అల్వాల్, జూలై 16 ప్రజా జ్యోతి**అల్వాల్ మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ ఆధ్వర్యంలో గోపాల్ నగర్ మెయిన్ రోడ్డులో ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ ఎస్ ఐ ఆర్ శిబిరం గురువారం నిర్వహించారు. ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఈ శిబిరంలో ధర్మారెడ్డి కాలనీ, డీఏడీ కాలనీ, మధురా నగర్, రాయల్ ఎన్‌క్లేవ్, సాయి సూర్య ఎన్‌క్లేవ్ తదితర కాలనీలకు చెందిన ప్రజలు పాల్గొని తమ ఓటరు వివరాలను ధృవీకరించడంతో పాటు పేరు నమోదు, మార్పులు, సవరణలు వంటి సేవలను పొందారు.

శిబిరాన్ని డిప్యూటీ తహసీల్దార్ పృథ్వి సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ (ఆర్‌ఐ), బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌ఓలు) మరియు ఇతర సంబంధిత అధికారులు శిబిరం నిర్వహణను పర్యవేక్షిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టారు.

ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ మాట్లాడుతూ, ప్రతి అర్హుడైన ఓటరు తన పేరు ఓటరు జాబితాలో సక్రమంగా నమోదు అయ్యేలా చూసుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకుని తమ ఓటరు వివరాల్లో అవసరమైన మార్పులు, చేర్పులు చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మీకాంత్ రెడ్డి, సురేందర్ రెడ్డి, లడ్డు రెడ్డి, శ్రీశైలం యాదవ్, వెంకటేష్, సర్వేష్ యాదవ్, కొండల్ రెడ్డి, అజిత్, ఉదయ్, సందీప్ రెడ్డి, చింటూ తదితరులు పాల్గొని శిబిరం నిర్వహణలో సహకరించారు. స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ఓటరు నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవడంతో శిబిరం విజయవంతంగా ముగిసింది.

# నేరాల నియంత్రణలో మరింత అప్రమత్తంగా ఉండాలి

**మహేశ్వరం జోన్ డిసిపి నారాయణరెడ్డి**

**హైదరాబాద్ గ్రీన్ ఫార్మా పిఎస్ ఆకస్మిక తనిఖీ**

**భద్రత మరింత పెంపొందించేలా సేవలందించాలి**

**యాచారం, జులై 16 (ప్రజాజ్యోతి):** నేరాల నియంత్రణలో అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని మహేశ్వరం జోన్ డిసిపి నారాయణరెడ్డి చెప్పారు. గురువారం డీసీపీ.. హైదరాబాద్ గ్రీన్ ఫార్మసిటీ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి పనితీరును పరిశీలించారు. పరిశీలన అనంతరం సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. డిసిపి మాట్లాడుతూ.. శాంతిభద్రతలను పరిరక్షిస్తూ స్నేహపూర్వక సేవలందించే ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానం ద్వారా ప్రజలకు చేరువలో ఉండాలని సూచించారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. ప్రతి ఫిర్యాదును వెంటనే స్వీకరించి చట్టప్రకారం తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కేసుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ కేసుల్లో నాణ్యత, పారదర్శకంగా ఉండేలా నిర్దేశించిన గడువులోగా దర్యాప్తును పూర్తిచేయాలని సూచించారు. నమోదైన ఏ కేసులు పెండింగ్లో ఉండవద్దని త్వరితగతిన కేసులను పూర్తి చేయాలన్నారు. సమాజంలో మహిళలు, చిన్నారులు, వృద్ధుల భద్రత అత్యంత ఆవశ్యకమని జరుగుతున్న నేరాలపై సత్వర చర్యలు తీసుకోవడంతో పాటు వారికి సంబంధించిన కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని




ఆదేశించారు. ప్రధానంగా ప్రజల్లో భద్రతను పెంపొందించేలా సేవలందించాలని దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో ఏసీపీ కెపివి రాజు, సిఐ సత్యనారాయణ, ఎస్‌ఐలు సునీల్ కుమార్, సైదులుతోపాటు పీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామీణ అభివృద్ధికి కాంగ్రెస్

**ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో రూ.3.20 కోట్లతో 16 కొత్త పంచాయతీ భవనాలు మంజూరు**

**తలకొండపల్లి మండలాన్ని అన్ని రంగాలలో ఆదర్శంగా తీర్చిదిద్దుతా**

**కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**

తలకొండపల్లి,జూలై 15 (ప్రజాజ్యోతి) కాంగ్రెస్ ప్రజా పాలనలో గ్రామీణ అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి శాసనసభ నియోజకవర్గం పరిధిలోని తలకొండపల్లి మండల అభివృద్ధికి పెద్దపీట వేస్తూ 16 గ్రామ పంచాయతీలకు ఒక్కొక్క గ్రామానికి రూ.20 లక్షల చొప్పున నూతన గ్రామపంచాయతీ భవనాలను మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 2026–27 నిధులతో తలకొండపల్లి మండలానికి రూ.3.20 కోట్లతో 16 గ్రామపంచాయతీ భవనాలు మంజూరైనట్లు ఎమ్మెల్యే తెలిపారు.

**ఎమ్మెల్యే కసిరెడ్డి కృషి ఫలితం**

కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రత్యేక చొరవతో తలకొండపల్లి మండలానికి జిల్లాలోనే అత్యధికంగా నిధులు మంజూరయ్యాయని వివిధ గ్రామాల నాయకులు హర్షం వ్యక్తంచేశారు.గ్రామాల్లో పరిపాలన పటిష్టపరచడం,ప్రజలకు తక్షణ సేవలు అందించడమే లక్ష్యంగా ఈ భవనాల నిర్మాణానికి రూపకల్పన చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు.పంచాయతీవ భవనానికి రూ.20 లక్షల చొప్పున మొత్తం రూ.320.00 లక్షలు మంజూరయ్యాయని వారు పేర్కొన్నారు.

**తలకొండపల్లిలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం**

నిరుపేద మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన ప్రపంచ స్థాయిలోని విద్యను అందించాలని లక్ష్యంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల శ్రీకారం చుట్టినట్లు ఆ పనులు పరిగతన సాగుతున్నట్లు ఆయన తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం రూ.200 కోట్లతో యంగ్ ఇండియా పాఠశాల నిర్మాణాన్ని అధునాతన పద్ధతిలో నిర్మిస్తున్నట్లు ఈ పాఠశాలను పేద, మధ్యతరగతి విద్యార్థులకు అంకితం చేస్తామని ఎమ్మెల్యే దిమా వ్యక్తం చేశారు.

**సంక్షేమంతో పాటు అభివృద్ధికి పెద్దపీట**

కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న రైతు భరోసా,ఇందిరమ్మ ఇళు ,,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,రూ.500కే గ్యాస్ సిలిండర్ వంటి సంక్షేమ పథకాలతో పాటు గ్రామీణ మౌలిక వసతుల కల్పనకు కూడా పెద్దపీట వేస్తోందని ఈ క్రమంలోనే తలకొండపల్లి మండలంలో కొత్త పంచాయతీ భవనాల నిర్మాణం గ్రామీణ పాలనకు మరింత ఊతమిస్తుందని స్థానిక



నాయకులు అంటున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నమని ఎమ్మెల్యే తెలిపారు.సంక్షేమంతో పాటు అభివృద్ధి కూడా రెండు కళ్లుగా ముందుకు వెళ్తున్నామని,తలకొండపల్లి మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం అని ఆయన అన్నారు.ప్రతి గ్రామానికి సొంత పంచాయతీ భవనం,మంచి రోడ్లు,తాగునీరు,వైద్య సదుపాయాలు కల్పిస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.యువతకు ఉపాధి అవకాశాలు కల్పించి మండలాన్ని అన్ని రంగాల్లో ముందు నిలబెడతాం” అని తెలిపారు.ఈ నిర్ణయంతో తలకొండపల్లి మండలంలోని గ్రామాల్లో పాలనా వ్యవస్థ మరింత బలోపేతం కానుందని ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు..

# గ్రామంలో ప్రతి ఒక్కరు ఓటరు గా నమోదు కావాలి

**దారుర్ పర్యటనలో కలెక్టర్ దీపక్ తివారీ దిశానిర్దేశం**

వికారాబాద్ ప్రతినిధి, జూలై 16( ప్రజా జ్యోతి): గ్రామాల్లో ప్రతి అర్హుడు ఓటరుగా నమోదు కావాలని, ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తి స్థాయిలో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ అధికారులను ఆదేశించారు. గురువారం వికారాబాద్ నియోజకవర్గం దారుర్ మండల కేంద్రంలో ఆయన ఆకస్మిక పర్యటన నిర్వహించి ఎస్ఐఆర్ ప్రక్రియ, మహిళా సంఘం సమావేశం, ఇందిరమ్మ మహిళా శక్తి కుట్టు కేంద్రం, తరిగోపుల ప్రాథమిక పాఠశాల, ఆయిల్ ఫామ్ సాగు ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటింటికీ పంపిన ఎన్యూమరేషన్ ఫారాలు తప్పనిసరిగా తిరిగి సేకరించే బాధ్యత బిఎల్ఓలదేనని స్పష్టం చేశారు. ఫారాల పూరణలో ప్రజలకు సహకరించడంతో పాటు తండాల ప్రజలకు అవగాహన కల్పించి డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. గ్రామాల్లో లేని వారు ఆన్‌లైన్ ద్వారా ఫారాలు సమర్పించే విధంగా ప్రచారం



చేయాలని తెలిపారు. మహిళా సంఘాల సమావేశంలో పాల్గొన్న కలెక్టర్, బ్యాంకు రుణాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని మహిళలకు సూచించారు. రుణాలను సకాలంలో చెల్లించాలని, జాతీయ కుటుంబ ప్రయోజన పథకం (ఎన్ ఎఫ్ బి ఎస్)ను ప్రతి కుటుంబం ఉపయోగించుకునేలా డ్వాక్రా మహిళలు చైతన్యం తీసుకురావాలని అన్నారు. ఇందిరమ్మ మహిళా శక్తి కుట్టు కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్, విద్యార్థుల యూనిఫాంలను సమయానికి పాఠశాలలకు పంపిణీ చేయాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయ రంగంపై మాట్లాడుతూ వర్షాలు ఆలస్యమైతే ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు అవగాహన కల్పించాలని, యూరియా, డిఏపి లభ్యతపై రైతులకు నిరంతరం సమాచారం అందించాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. తరిగోపుల ప్రాథమిక పాఠశాలను సందర్శించిన కలెక్టర్, విద్యార్థుల గణిత నైపుణ్యాన్ని అభినందిస్తూ నాణ్యమైన విద్యతో పాటు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలని తెలిపారు. అనంతరం ఆయిల్ ఫామ్ సాగును పరిశీలించిన కలెక్టర్, ఈ పంటపై రైతుల్లో ఆసక్తి పెంచాలని, ప్రభుత్వ సబ్సిడీలు, అంతర పంటల లాభాలపై అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో అసిస్టెంట్ కలెక్టర్ (ట్రైనీ) సచిన్ బస్వరాజ్ గుట్టూరు, డిఆర్‌డిఓ స్వర్ణలత, డిహెచ్ఎస్ఓ సత్తార్, జిల్లా వ్యవసాయ అధికారి కవిత, తహసిల్దార్ సాజిదా బేగం, ఎంపీడీఓ నరసింహులు, ఎంఈఓ చెన్నయ్య, సర్పంచ్ పర్మిల తదితరులు పాల్గొన్నారు.

# రమణ మూర్తిపై దాడికి మద్దతుగా ప్రజా సంఘాల నిరసనగ

**-హిందూ మతోన్మాది, ఆర్ఎస్ఎస్ నాయకుడు కాష్యపు రెడ్డిని అరెస్ట్ చేయాలి**

**-సిఐటియు ప్రజా సంఘాల నిరసన**



తాండూరు జులై 16 ప్రజా జ్యోతి:– ఓ టీవీ ఛానల్ చర్చా కార్యక్రమంలో భాగంగా జై భారత్' సంస్థ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయ విహారం రమణ మూర్తి ఇంటర్వ్యూ ఇవ్వగా ఆయనపై కుట్రపూరితంగా జరిగిన దాడిని నిరసిస్తూ, తాండూరు పట్టణంలోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ముందు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఓ టివి ఛానల్ ?చర్చా వేదికల్లో పాల్గొన్న సందర్భంగా భావప్రకటన స్వేచ్ఛను హరిస్తూ, భౌతిక దాడులకు పాల్పడటం అత్యంత అప్రజాస్వామికమని ఆగ్రహం వ్యక్తం చేశారు. రమణ మూర్తిపై దాడికి పాల్పడిన కాశ్యపు రెడ్డిని తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. సమాజంలో నిజాలను మాట్లాడుతున్న మేధావులపై,ప్రజాస్వామ్యవాదులపై దాడులు చేయడం అరాచకమని, దీనిని ప్రజా సంఘాలన్నీ ముక్తకంఠంతో ఖండిస్తు న్నాయని స్పష్టం చేశారు. ?రమణ మూర్తిపై దాడికి పాల్పడిన కాశ్యపు రెడ్డిని పోలీసులు వెంటనే అరెస్టు చేసి ?నిందితుడిపై కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు.?ఈ నిరసన కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొని తమ నిరసన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మైనార్టీ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు ?అబ్దుల్ వాహాబ్,సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ?కె. శ్రీనివాస్,?ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు కె చెంద్ర య్య,? కెవిపిఎస్ నాయకు లు గుమ్మడి రత్నం,వ్యవ సాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బుగ్గయ్య, టి ఎస్ ఎం హెచ్ పి ఎస్ తాండూర్ అధ్యక్షులు డాక్టర్ మగ్దుం,మొహమ్మద్ సాధిఖ్,తదితరులు పాల్గొ న్నారు.?

# ముందుగా కుటుంబ సభ్యుల ఫారాలు పూర్తి చేయాలి

**డా. మెతుకు ఆనంద్**




వికారాబాద్ ప్రతినిధి, జూలై 16( ప్రజా జ్యోతి): వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డా. మెతుకు ఆనంద్ గురువారం వికారాబాద్ మండలం నారాయణపూర్, పులుసు మామిడి గ్రామాల్లో పర్యటించి ఎస్ ఐ ఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కీలక సూచనలు చేశారు. బిఆర్ఎస్ నాయకులు ముందుగా తమ కుటుంబ సభ్యుల ఎన్యుమరేషన్ ఫారాలను నింపి సంబంధిత బూత్ లెవల్ ఆఫీసర్లకు (బి ఎల్ ఓ లు) అందజేయాలని సూచించారు. ప్రతి బూత్‌కు అందజేసిన అనుమానాస్పద ఓటర్ జాబితాను జాగ్రత్తగా పరిశీలించి, అర్హులైన వారినే ఓటర్ జాబితాలో నమోదు చేయాలని తెలిపారు. ఒకే వ్యక్తి రెండు చోట్ల ఓటు కలిగి ఉండటం చట్టరీత్యా నేరమని, అలాంటి వారికి ఒక సంవత్సరం జైలు లేదా జరిమానా లేదా రెండూ విధించే అవకాశం ఉందని హెచ్చరించారు. నారాయణపూర్, పులుసు మామిడి గ్రామాల్లో ఇప్పటికే 70 శాతానికి పైగా డిజిటలైజేషన్ పూర్తవడం సంతోషకరమని పేర్కొన్నారు. ఇంకా ఏవైనా పొరపాట్లు ఉంటే సవరించుకునే అవకాశం (ఎడిట్) కొనసాగుతుందని, ఈ అవకాశాన్ని ప్రతి ఓటరు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

# సాంకేతికతతో కేసుల ఛేదన వేగవంతం చేయాలి




**ఎస్పీ స్నేహ మెహ్రా** వికారాబాద్ ప్రతినిధి, జూలై 16(ప్రజా జ్యోతి): నేటి నేరాల స్వరూపం మారుతున్న నేపథ్యంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగిస్తూ కేసులను త్వరితగతిన ఛేదించాల్సిన అవసరం ఉందని వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా క్రైమ్ స్టాఫ్, సైబర్ వారియర్స్‌కు నిర్వహించిన ఒకరోజు ప్రత్యేక శిక్షణ కార్యక్రమంలో ఆమె పాల్గొని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ శిక్షణలో సిడిఆర్, ఐపిడిఆర్ టవర్ డంప్ అనాలిసిస్‌తో పాటు ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, ట్విట్టర్ (ఎక్స్) వంటి సోషల్ మీడియా వేదికల వినియోగం, హ్యూమన్ ఇంటెలిజెన్స్ ద్వారా నేరాల దర్యాప్తు పద్ధతులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, నేరస్థులు మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియా, డిజిటల్ కమ్యూనికేషన్‌ను విస్తృతంగా వినియోగిస్తున్నారని, అందువల్ల సాంకేతిక ఆధారాల విశ్లేషణ కీలకమని పేర్కొన్నారు. సి డి ఆర్, ఐపిడిఆర్, టవర్ డంప్ డేటా విశ్లేషణతో పాటు సోషల్ మీడియా మానిటరింగ్ ద్వారా కీలక ఆధారాలు సేకరించి కేసులను వేగంగా ఛేదించవచ్చని తెలిపారు. పెండింగ్ కేసులపై నిరంతరం సమీక్ష జరిపి, డిజిటల్ సాక్ష్యాలను శాస్త్రీయంగా సేకరించి కోర్టులో బలమైన అభియోగపత్రాలు దాఖలు చేయాలని అధికారులకు సూచించారు. అలాగే సోషల్ మీడియా ద్వారా నేరాలకు పాల్పడుతున్నవారిని గుర్తించడం, పరారీలో ఉన్న నిందితుల ఆచూకీ తెలుసుకోవడం, సైబర్ నేరాలు, మహిళలు మరియు చిన్నారుల కేసుల్లో డిజిటల్ ఇంటెలిజెన్స్‌ను సమర్థంగా వినియోగించాలని ఆదేశించారు. ప్రతి దర్యాప్తు అధికారికి సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంపొందించుకోవడం అవసరమని, ఆధునిక దర్యాప్తు పద్ధతులను నేర్చుకుని ప్రజలకు వేగవంతమైన, నాణ్యమైన పోలీసు సేవలు అందించాలని ఎస్పీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిటిసి డీఎస్పీ శ్రీనివాస్, సీసీఎస్ ఇన్స్పెక్టర్ బల్వంత్ రాయ్, ఐటీ సెల్ ఎస్ఐ శంకర్, ఐటీ సెల్ సిబ్బంది, జిల్లా క్రైమ్ స్టాఫ్, సైబర్ వారియర్స్ ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# కరెంట్ షాక్ తో వ్యక్తి మృతి



**బషీరాబాద్ జులై 16 ప్రజా జ్యోతి** కరెంట్ షాక్కుతో వ్యక్తి మృతి చెందిన సంఘటన ఎస్ఐ విఠల్ తెలిపారు వివరాల ప్రకారం గురువారం ఉదయం 08:00 గంటలకు జార్పులా రాములు నాయక్ 51 సంవత్సరలు బాబు నాయక్ తండా బహిర్బుమి కి వెల్లి వాస్తు గ్రామ సమీపంలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ ను కరెంట్ రవడం లేదు అని పారిసిలిస్టుండగా ప్రమాదవశాత్తు కరెంటు షాక్ తగిలి చానిపోయినాట్లు బార్య సుశీల బాయి పిర్యాదు చెయగా కేసు నమోదు చేయడం జరిగింది. ఎస్ఐ తెలిపారు.

# ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో బషీరాబాద్ మండలంలో పత్తి, కంది పంటల క్షేత్ర పరిశీలన రైతులకు శాస్త్రీయ సూచనలు








**బషీరాబాద్ జులై 16 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండలం, వికారాబాద్ జిల్లా: ఎల్‌నినో ప్రభావంతో ఈ ఖరీఫ్ సీజన్‌లో వర్షాభావ పరిస్థితులు నెలకొని, నేలలో తేమ తగ్గిన నేపథ్యంలో తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం (టి ఆర్ వి కె), పరిగి వ్యవసాయ పరిశోధనా స్థానం (ఏ ఆర్ ఎస్), తాండూర్ సంయుక్తంగా బషీరాబాద్ మండలంలోని నవల్గ, ఎక్మాయి, నీళ్లపల్లి, క్లస్టర్ గ్రామాల్లో పత్తి, కంది పంటలపై క్షేత్ర స్థాయి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డా. టి. రాజేశ్వర్ రెడ్డి, శాస్త్రవేత్త (పంట సంరక్షణ), తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం (టిఆర్వికే), పరిగి, డా. వై. భారతి, శాస్త్రవేత్త, వ్యవసాయ పరిశోధనా స్థానం (ఏ ఆర్ ఎస్), తాండూర్, మండల వ్యవసాయ అధికారి అనిత, వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీ శామ్యూల్ మ ప్రవీణ్ పాల్గొన్నారు. శాస్త్రవేత్తలు నవల్గ, ఏక్మై, నీలపల్లి గ్రామాల్లో పత్తి, కంది పంటలను పరిశీలించి, ఈ ఏడాది రుతుపవనాలు ఆశించిన స్థాయిలో లేకపోవడం వల్ల పలు పొలాల్లో నేలలో తేమ తగ్గినట్లు గుర్తించారు. నవల్గ గ్రామంలో పత్తి పంటలో తక్కువ మొలక శాతం నమోదై, కొన్ని పొలాల్లో మొక్కల మధ్య ఖాళీలు (గ్యాప్‌లు) ఏర్పడినట్లు గమనించారు. రైతులు ఆలస్యం చేయకుండా గ్యాప్ ఫిల్లింగ్ చేపట్టాలని సూచించారు. ఎల్‌నినో పరిస్థితుల కారణంగా వర్షాలు కురిసిన అనంతరం పత్తి పంటలో రసం పీల్చే పురుగులు అయిన జాసిడ్లు, త్రిప్స్, తెల్లదోమ, ఆఫిడ్స్ ఉధృతి పెరిగే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు తెలిపారు. అందువల్ల రైతులు పొలాలను తరచూ పరిశీలిస్తూ, పురుగుల ఉధృతి ఆర్థిక నష్ట స్థాయికి చేరుకున్నప్పుడు మాత్రమే శాస్త్రీయ సిఫార్సుల మేరకు థయామెథోక్సామ్ 25 ఔ+ ఏ 0.2 గ్రాములు/లీటరు నీటికి లేదా ఏసిఫేట్ 75 ఞా ఏ 1.5 గ్రాములు/లీటరు నీటికి పిచికారీ చేయాలని సూచించారు. వర్షాభావ పరిస్థితుల్లో పంట ఎదుగుదల మెరుగుపడేందుకు వర్షాలు కురిసిన తర్వాత 19:19:19 నీటిలో కరిగే ఎరువును 10 గ్రాములు/లీటరు నీటికి కలిపి ఆకులపై పిచికారీ చేయాలని, అలాగే నానో డీఏపీ 2--4 మి.లీ./లీటరు మరియు నానో యూరియా 2--4 మి.లీ./లీటరు మోతాదులో ఆయా దశలకు అనుగుణంగా ఆకులపై పిచికారీ చేయడం ద్వారా పోషకాల వినియోగ సామర్థ్యం పెరిగి పంట ఆరోగ్యంగా ఎదుగుతుందని తెలిపారు. అదేవిధంగా నేలలో తేమను సంరక్షించేందుకు కలుపు నివారణ, అంతర దుక్కులు నిర్వహించడం, వర్షపు నీరు పొలంలో నిల్వ ఉండేలా చర్యలు తీసుకోవడం, వర్షపాతం నమోదైన తర్వాత మాత్రమే నేల ఎరువులు వేయడం, అధిక మోతాదులో నత్రజని ఎరువులు వినియోగించకుండా సమతుల్య పోషక యాజమాన్యాన్ని పాటించాలని రైతులకు సూచించారు. ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు పంటలను నిరంతరం పరిశీలిస్తూ, ఏవైనా పురుగు లేదా తెగుళ్ల సమస్యలు కనిపించిన వెంటనే సమీప వ్యవసాయ అధికారులు లేదా తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం (టి ఆర్ వి కె), పరిగి వ్యవసాయ పరిశోధనా స్థానం (ఏ ఆర్ ఎస్) తాండూర్ శాస్త్రవేత్తలను సంప్రదించాలని సూచించారు. శాస్త్రీయ యాజమాన్య పద్ధతులను సకాలంలో అమలు చేయడం ద్వారా వర్షాభావ పరిస్థితుల్లో కూడా పంట నష్టాన్ని గణనీయంగా తగ్గించుకొని మెరుగైన దిగుబడులు సాధించవచ్చని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సింలు గౌడ్, అంజలయ్య, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బిఎల్‌ఓలు 'సార్' పై ప్రజలకు సహకరించాలి

**జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ ధారూర్, జూలై 16( ప్రజా జ్యోతి):** గ్రామాల్లో ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు అయ్యేవిధంగా బిఎల్ఓ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఎస్ఐఆర్ ప్రక్రియ, మహిళా సంఘం సమావేశం, ఇందిరమ్మ మహిళా శక్తి కుట్టు కేంద్రం, తరిగోపులలో ప్రాథమిక పాఠశాలను, ఆయిల్ ఫామ్ సాగు, వ్యవసాయ పంట పొలాలను జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ ఆకస్మికంగా పర్యటించి పరిశీలించారు. ఎస్ఐఆర్ లో భాగంగా ఇంటింటికి ఇచ్చిన ఎన్యూమరేషన్ ఫారాలను తప్పనిసరిగా తిరిగి వచ్చే విధంగా బిఎల్ఓ తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఎన్యూమరేషన్ ఫారాలను పూరించడంలో ప్రజలకు సహకరించాలని అదేవిధంగా తండాలలోని ప్రజానీకానికి సైతం ఎస్ఐఆర్ పై అవగాహన కల్పించి పూర్తిస్థాయిలో ఎన్యూమరేషన్ ఫారాలను వెనక్కి తీసుకుని డిజిటలైజేషన్ ప్రక్రియను చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. గ్రామాల్లో లేని వారు ఆన్ లైన్ ద్వారా ఎన్యూమరేషన్ ఫారాలను సమర్పించాలి అనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కలెక్టర్ తెలిపారు. మహిళా సంఘం ఏర్పాటు చేసుకున్న సమావేశానికి జిల్లా కలెక్టర్ హాజరై మహిళలు బ్యాంకు రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని కలెక్టర్ తెలిపారు. బ్యాంకు లింకేజీ రుణాలను ఎప్పటికప్పుడు చెల్లించాలని కలెక్టర్





సూచించారు. జాతీయ కుటుంబ ప్రయోజన పథకం (ఎన్.ఎఫ్.బి.ఎస్)ను ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకునే విధంగా డ్వాక్రా మహిళలు తమ వంతు కృషి చేయాలన్నారు. విద్యార్థిని, విద్యార్థులకు ఏకరూప దుస్తులను సిద్ధం చేస్తున్న ఇందిర మహిళా శక్తి కుట్టు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. పంపిణీకి సిద్ధం ఉన్న దుస్తులను పాఠశాలకు అందజేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. సకాలంలో వర్షాలు కురియని పక్షంలో ప్రత్యామ్నాయ పంటలు వేసుకునేందుకు రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు. రైతు నేస్తం సమావేశాలు నిర్వహించి యూరియా, డిఏపి లభ్యతపై ఏఈఓల ద్వారా రైతులకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని కలెక్టర్ సూచించారు. అనంతరం తరిగోపుల ప్రాథమిక పాఠశాలను సందర్శించి గుణితాలు, గణితంలో విద్యార్థుల నైపుణ్యతను గుర్తించి అభినందించారు. నాణ్యమైన విద్యా ప్రమాణాలతో బోధించడంతోపాటు మెనూ ప్రకారం భోజనం అందించాలని సూచించారు. తరిగోపుల లో ఆయిల్ ఫామ్ సాగును క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించారు. ఆయిల్ ఫామ్ సాగుకు ఆసక్తి చూపే రైతులను గుర్తించి ఆధునిక సాంకేతికతను వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు. ఆయిల్ ఫామ్ సాగు వల్ల లాభాలు, ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీ, అంతర పంటల సాగుపై కూడా రైతులకు సూచించాలని తెలిపారు. అసిస్టెంట్ కలెక్టర్ (ట్రైనీ) సచిన్ బస్వరాజ్ గుట్టూరు, డిఆర్ఓ స్వర్ణలత, డిహెచ్ఎస్ఓ సత్తార్, జిల్లా వ్యవసాయ అధికారి కవిత, తహసిల్దార్ సాజిదా బేగం, ఎంపీడీఓ నరసింహులు, ఎంఈఓ చెన్నయ్య, ధారూర్ సర్పంచ్ ప్రమీళ గౌడ్ తదితరులు ఉన్నారు.

# ఎస్ఐఆర్ పార్టీ నాయకులకు దిశానిర్దేశం..

## క్షేత్రస్థాయిలో మరింత అప్రమత్తంగా పనిచేయాలని పిలుపు





గ్రామ నాయకులతో ముఖాముఖి.. స్థానిక పరిస్థితులపై ఆరా

ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించడమే లక్ష్యం:

బషీరాబాద్ జులై 16 ప్రజా జ్యోతి బషీరాబాద్ మండలంలోని గంగ్వార్, క్యాద్గిరా, ఇందర్ చెడ్ గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీశైల్ రెడ్డి పంజుగుల గురువారం గ్రామ నాయకులు, పార్టీ శ్రేణులతో సమావేశమై ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేసి పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పంజుగుల నర్సిరెడ్డి, పార్వతపల్లి సర్పంచ్ బి.పాండురంగారెడ్డి, క్యాద్గిరా గ్రామ సర్పంచ్ జైపాల్ రెడ్డి, బి ఎల్ ఏ ప్రభాకర్ తో పాటు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, గ్రామ నాయకులు, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు. గ్రామంలోని ఎస్ఐఆర్ కార్యక్రమం పురోగతి, స్థానిక సమస్యలు, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను నాయకులు శ్రీశైల్ రెడ్డి పంజుగుల దృష్టికి తీసుకురాగా, వాటి పరిష్కారానికి పార్టీ తరఫున పూర్తి సహకారం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వరుణ దేవ కరుణించవ

రెండో వార్డ్ కౌన్సిలర్ ఇంటిలో కప్ప కావిడికి పూజలు

**కొడంగల్ జూలై 16 ప్రజా జ్యోతి న్యూస్ :** వర్షా కాలం ప్రారంభమైనా సరైన వర్షాలు కురవక



పోవడంతో వరుణ దేవుడు కరుణించి వర్షాలు సమృద్ధిగా కురవాలని గురువారం కొడంగల్ మున్సిపాలిటీ రెండో వార్డు కౌన్సిలర్ ఆర్.వాణిశ్రీ మధుసూదన్ యాదవ్ స్వగృహంలో గాంధీనగర్ కాలనీ మహిళలు కప్ప కావిడితో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రోహిణి కార్తె నుంచి ఆరుద్ర కార్తె వరకు ఆశించిన వర్షాలు పడకపోవడంతో వరుణ దేవుడు కరుణించాలని కోరుకున్నారు. కట్టెకు కోంద్రు కప్ప వేపాకులపై ఉంచి పసుపు, కుంకుమ, వేసి ఇంటింటికి తిప్పుతూ, బిందెల నుండి బయలు నీళ్లు తెచ్చి పోశారు. వానమ్మా వానమ్మా ఒక్కసారి వచ్చిపోవా అంటూ వరుణ దేవుడిని ఆటపాటలతో
పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మధు సూదన్ యాదవ్, మిఠాయి రాజేందర్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థుల దుస్తులు పారవేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి

విద్యాశాఖ నిర్లక్ష్యం కారణంగానే ఇలా జరిగింది

అంబేద్కర్ ప్రజా సంఘం జిల్లా కార్యదర్శి బుడగ జంగం వెంకటేష్



**తాండూరు జులై 16 ప్రజా జ్యోతి :-** ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న పేద విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న ఏకరూప దుస్తులను విద్యార్థులకు అందించాల్సిన ఉపాధ్యాయులు ఇలా నిర్మాణస్య ప్రాంతంలో పారవేయడంపై అంబేద్కర్ ప్రజాసంఘం జిల్లా కార్యదర్శి బుడిగ జంగం వెంకటేష్ ఆవేదన వ్యక్తపరిచారు. ప్రైవేటు పాఠశాలలో చదువుకోలేని పేద విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించడంతో ప్రభుత్వం సహాయంగా ఒక పూట భోజనంతో పాటు ఏడాదికి రెండు జతల ఏకరూప దుస్తులు అందించడం జరుగుతుందని చెప్పారు. ఎంతోమంది పేద విద్యార్థులకు అందించాల్సిన ఈ దుస్తులు ఇలా నిర్మానుష ప్రాంతంలో దర్శనం ఇవ్వడం విద్యాశాఖకే అవమానకరమన్నారు. సరైన దుస్తులు లేకపోవడంతో ఎంతోమంది పేద విద్యార్థులు చినిగిన చొక్కాల తో పాఠశాలకు వస్తున్న సన్నివేశాలు చూసామన్నారు. విద్యార్థులకు ఇవ్వాల్సిన దుస్తులు ఇలాగేనా పారవేయడం అంటూ ప్రశ్నించాడు. ఏది ఏమైనా ఈ విషయంపై జిల్లా కలెక్టర్కు సంబంధిత విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేస్తానని చెప్పారు.

# నవాంద్గి సొసైటీ చైర్మన్ ఎంపిక ఎమ్మెల్యే ఏకపక్ష నిర్ణయంకాదు

కుటుంబ సమస్య కుటుంబంలోని మాట్లాడుకోవాలి

-సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్



**బషీరాబాద్ జులై 16 ప్రజా జ్యోతి** నవాంద్గి సొసైటీ చైర్మన్ ఎంపిక ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి నిర్ణయం ఏకపక్షం కాదని అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని సామరస్యంగా నిర్ణయమని సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ స్పష్టం చేశారు. గురువారం బషీరాబాద్ మండలంలోని రైస్ మిల్లులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జీవన్గి గ్రామంలో బుధవారం రోజు నిర్వహించిన విలేకరుల సమావేశంలో కొందరు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏఎంసి చైర్మన్ మాధవరెడ్డి, సొసైటీ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ శంకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి కొందరు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి తన సొంత నిర్ణయంతోనే సొసైటీ చైర్మన్ ఎంపిక చేశారని వ్యాఖ్యలు వాస్తవాలకు విరుద్ధమని అన్నారు. చైర్మన్ ఎంపిక ప్రక్రియలో పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు డైరెక్టర్లు అభిప్రాయాల పరిజ్ఞానంలోకి తీసుకొని ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ఎమ్మెల్యే పై ఏకపక్ష నిర్ణయం తీసుకున్నారని ఆరోపణలను సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజ వర్ధన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ చందర్ నాయక్ తీవ్రంగా ఖండించారు. ప్రజలను తప్పుదోవ పట్టించి విధంగా నిరాధారణ ఆరోపణలు చేయడం సరి కాదని వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని వారు సూచించారు. కాంగ్రెస్ పార్టీ కుటుంబం లాంటిది అందరు కలిసి మాట్లాడుకోవాలని సూచించారు. గ్రామాలను మండలాన్ని అభివృద్ధి దిశలో ఉంచుదామని అందరం కలిసికట్టుగా ఉండాలని పేర్కొన్నారు. అలాగే పార్టీ సొసైటీ అభివృద్ధి కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విష్ణువర్ధన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, వడ్డే హనుమంతు,భీమప్ప, ఆర్ఎంపీ డాక్టర్ నర్సింలు, సతీష్ కుమార్, రియాజ్, సత్తార్, గోపాల్, రాజేందర్ రెడ్డి, అను ప్ ,చందర్ ప్రకాష్ శ్రీకాంత్ రఘు, రాజు కెమ్య,సురేష్ నర్సింలు,వివిధ గ్రామాల నుంచి వచ్చిన కాంగ్రెస్ సర్పంచులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.